


# PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 70, పేజీలు - 08
బుధవారం, ఆగష్టు 13, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## ఉస్మానియా ఆసుపత్రి గోషామహల్ స్టేడియానికి తరలింపు

### - తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉస్మానియా జనరల్ ఆసుపత్రిని గోషామహల్ స్టేడియానికి తరలించే అంశంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గోషామహల్ స్టేడియంలో నూతన భవనం నిర్మించి ఉస్మానియా ఆసుపత్రిని అక్కడకి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని

2లో..

## వీధి కుక్కలపై సుప్రీంకోర్టు ఆదేశాలు

### - రాహుల్ గాంధీ తీవ్ర అభ్యంతరం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోని వీధి కుక్కలన్నింటినీ వెంటనే పట్టుకుని షెల్టర్లకు తరలించాలంటూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ ఆదేశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు.

2లో..

## బంగారంపై సుంకాలు ఉండవు

### - ట్రంప్ కీలక ప్రకటన



**న్యూయార్క్ (ప్రశ్న న్యూస్)** అంతర్జాతీయ మార్కెట్లను కొన్ని రోజులుగా కలవరపెడుతున్న ఊహాగానాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెరదించారు. బంగారం దిగుమతులపై తమ ప్రభుత్వం ఎలాంటి సుంకాలు (టారిఫ్‌లు) విధించడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ట్రంప్ తన సోషల్

2లో..

## ఈసీకి సుప్రీం కోర్టు బ్రేకులు

- బిహార్ ఓటర్ల జాబితా సవరణపై తీవ్ర దుమారం
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన పలు పార్టీల నేతలు
- పౌరసత్వం నిర్ధారించే హక్కు ఈసీకి లేదన్న విపక్షాలు




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలేలా ఉంది. ఈ అంశంపై విచారణ కొనసాగిస్తోన్న సర్వోన్నత న్యాయస్థానం ఈసీకి పరోక్షంగా వార్నింగ్ ఇచ్చింది. ఈ సవరణ ప్రక్రియ చట్టవిరుద్ధమని తేలితే బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి రెండు నెలల ముందు పక్కనపెట్టాల్సి వస్తుందని

2లో..

# 72 గంటలు అలర్ట్ మోడ్

## భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

- అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు - లాండ్ అండ్ ఆర్డర్ పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలి
- విద్యుత్, వైద్యారోగ్య, విపత్తు నిర్వహణ సహా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి
- ప్రాణ నష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడాలి - ఐటీ, విద్యా శాఖల అధికారులు పరిస్థితికి తగినట్లు నిర్ణయం తీసుకోవాలి
- భారీ వర్ష సూచన ఉన్న జిల్లాలకు ప్రత్యేకాధికారుల నియామకం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉండటంతో సీఎం రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. రాబోయే 72 గంటలు అందరూ అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఎక్కడ ఏం జరిగినా సమాచారం కంట్రోల్ రూం కు చేరేలా చూడాలన్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షితప్రాంతాలకు తరలించాలని ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగడానికి వీల్లేదన్నారు. సహాయక చర్యలకు అవసరమైన నిధులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్ ట్రాన్స్ఫార్మర్ లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. గతంలో

2లో..

## రాజధాని ప్రగతి ప్రజలకు కనిపించాలి

### గడువు కంటే ముందే పనుల పూర్తి కావాలి

- అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్ష
- మొత్తం రూ. 81,317 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ ప్రతిపాదన
- ఇప్పటికే రూ. 50,552 కోట్ల పనులకు టెండర్లు పూర్తి
- సమీక్షకు హాజరైన మంత్రి నారాయణ, ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్లు
- భవనాలు, రోడ్లు, వరద నియంత్రణ పనులపై చర్చ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రికార్డు టైమ్ లో రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువు కంటే ఆరు నెలల ముందే పనుల్ని పూర్తి చేసి నగర నిర్మాణం పూర్తవ్వాలని సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాజధాని నిర్మాణ పనుల పురోగతి సహా, వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు తదితర అంశాలపై ముఖ్యమంత్రి సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో పాటు రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

#### అత్యుత్తమ నివాస నగరంగా అమరావతి

ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా అమరావతి నిర్మాణం

2లో..

## బండి సంజయ్‌కి కేటీఆర్ లీగల్ నోటీసులు

### - డెడ్‌లైన్ ముగియడంతో చర్యలు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై నిరాధార ఆరోపణలు చేశారన్న కేటీఆర్
- కేంద్ర మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా మాట్లాడారని ఆగ్రహం
- రాజకీయ ఉనికి కోసం ఇలా దిగజారి మాట్లాడటం సరికాదన్న మాజీ మంత్రి
- బండి సంజయ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్

2లో..



## సీబీఐకి లాయర్ వామనరావు దంపతుల హత్య కేసు

### - సుప్రీంకోర్టు కీలక తీర్పు

2లో..




## అన్నదమ్ములకు మంత్రి పదవి ఇస్తే తప్పేంటి.?

- ఖమ్మంలో ముగ్గురు మంత్రులు ఉన్నరు
- నల్గొండలో ముగ్గురు ఉంటే తప్పేంటి.?
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం కాంగ్రెస్ పార్టీలో, రేవంత్ సర్కార్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. గత కొంత కాలంగా మంత్రి పదవి కోసం పట్టుపడుతున్న ఆయన సీఎం రేవంత్ సహా పార్టీపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. తనకు ఎన్నికలకు ముందు మంత్రి పదవి ఇస్తామని చెప్పి మాట తప్పుతున్నారని తన నియోజకవర్గానికి నిధులు కూడా విడుదల

2లో..

## కేంద్ర బలగాల భద్రతతో రీపోలింగ్ నిర్వహించాలి

### జడ్పీటీసీ ఎన్నికలపై జగన్ సంచలన స్పందన

- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో తీవ్ర అక్రమాలు జరిగాయన్న జగన్
- అధికారాన్ని దుర్వినియోగం చేసి చంద్రబాబు రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ఆరోపణ
- పోలీసులే దగ్గరుండి టీడీపీ దౌర్జన్యాలకు కాపలా కాశారని విమర్శ
- అక్రమాలపై ఆధారాలతో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని వెల్లడి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పులివెందుల నియోజకవర్గంలోని ఒక చిన్న జడ్పీటీసీ సీటును లాక్కునేందుకు, రాజంపేటలో మరో చిన్న ఒంటిమిట్ట జడ్పీటీసీ సీటును బలవంతంగా చెరబట్టేందుకు ఒక గూండా మాదిరిగా చంద్రబాబు అరాచకాలు చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారంటూ వైసీపీ అధినేత జగన్ ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని రౌడీల రాజ్యం దిశగా

2లో..

## తెలంగాణలో 13 పార్టీల గుర్తింపు రద్దు

- కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం
- రాష్ట్ర ఎన్నికల అధికారికి సమాచారమిచ్చిన ఈసీఐ




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ముందు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలోని పలు పార్టీలకు భారీ షాకిచ్చింది. ఒకటి, రెండు కాదు ఏకంగా 13 పార్టీల గుర్తింపు రద్దు చేసింది. ఈమేరకు కేంద్రం ఎన్నికల సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది. 13 పార్టీల గుర్తింపు రద్దు గురించి తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డికి సమాచారం

2లో..

## ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలి

- అటవీ, రెవెన్యూ భూముల హద్దులు నిర్ధారించాలి
- అటవీ జంతువుల దాడి బాధితులకు తక్షణ పరిహారం
- అధికారుల ప్రమోషన్లు, అవార్డులకు ప్రతిపాదనలు పంపాలి
- అటవీ నిఘా కెమెరాలు ఐసీసీసీతో అనుసంధానం
- అటవీ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు, అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అటవీ శాఖపై

2లో..

## అజహర్‌కే జూబ్లిహిల్స్ అసెంబ్లీ టిక్కెట్.?

### - సోనియా, రాహుల్‌తో భేటీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ టిక్కెట్ కోసం రేసు గట్టిగానే జరుగుతోంది. అయితే ఈ రేసులో అజహరుద్దీన్ ముందంజలో ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఆయనకు నేరుగా కాంగ్రెస్ హైకమాండ్ తో పరిచయాలు ఉండటంతో అక్కడి నుంచే తన పేరును ఖరారు చేసుకుంటున్నారు. మంగళవారం సోనియాతో పాటు రాహుల్ గాంధీతోనూ అజహరుద్దీన్ సమావేశం అయ్యారు. సోనియా సాధారణంగా

2లో..

# బండి సంజయ్‌కి కేటీఆర్ లీగల్ నోటీసులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఫోన్ ట్యాపింగ్ అంశంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. అప్పటి మంత్రి కేటీఆర్ ప్రోద్బలంతో పోలీసులు తన ఫోన్, తన భార్య ఫోన్ ట్యాపింగ్ చేశారని కుటుంబ వ్యక్తిగత ఫోన్ సంభాషణలు విన్నారని బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. తన కుటుంబసభ్యులతో పాటు బంధువులు, ఇంట్లో పనిచేసే సిబ్బంది ఫోన్లు ట్యాపింగ్ చేసి వివరాలు తెలుసుకుని ఎన్నికల్లో లబ్ధి పొందాలని బీఆర్ఎస్ నేతలు చూశారని బండి సంజయ్ అన్నారు.

### ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపణలు

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ అంశంలో అడ్డగోలుగా ఆరోపణలు చేశారని పేర్కొంటూ బండి సంజయ్ సంజయ్‌కు కేటీఆర్ నోటీసులు ఇచ్చారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అవాస్తవాలు ప్రచారం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 48 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకుంటానన్న కేటీఆర్ తాజాగా బండి సంజయ్‌కు లీగల్ నోటీసులు పంపించారు.

### కుటుంబసభ్యుల ఫోన్లు సైతం ట్యాపింగ్ చేశారంటూ సంచలనం

ప్రస్తుత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తన ఫోన్ తో పాటు కుటుంబసభ్యులైన హరీష్ రావు, కల్వకుంట్ల కవిత ఫోన్లు కూడా ట్యాప్ చశారని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ ఆదేశాలతో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఫోన్లు ట్యాపింగ్ చేపించారని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని కేటీఆర్ ప్రజలకు నిరూపించుకోవాలంటే ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. తాను గతంలోనే ఆలయానికి వెళ్లి తడి బట్టలతో ప్రమాణం చేశానని, ఎప్పుడు కావాలన్నా వచ్చి ప్రమాణం చేస్తాని బండి సంజయ్ అన్నారు. ఈ వ్యాఖ్యలు సీరియస్ గా తీసుకున్న కేటీఆర్.. అసత్యాలు ప్రచారం చేసినందుకు 48 గంటల్లో క్షమాపణ చెప్పాలని గడువిచ్చారు. కానీ నిర్ణీత సమయంలోగా బండి సంజయ్ చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోకపోవడం, తనకు క్షమాపణ చెప్పని కారణంగా కేంద్ర మంత్రికి లీగల్ నోటీసులు ఇచ్చారు.

### వారికి కూడా లీగల్ నోటీసులు ఇస్తారా

కరీంనగర్‌లో ఇటీవల మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ నేను ఏం తప్పు చేశాను. మీ చెల్లెలు కవిత కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు. ఆమెకు మీరు లీగల్ నోటీసులిస్తారా.? కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశారని మాజీ పోలీస్ అధికారి రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో చెప్పడం నిజం కాదా. ఆయనకు కూడా కేటీఆర్ నోటీసులిస్తావా? అసలైన దోషులకు నోటీసులు ఇవ్వాలనుకుంటే తండ్రీకొడుకులు కేసీఆర్, ఆయన కొడుకు జీవితాంతం జైల్లోనే ఉంటారు. వాళ్లు మాట్లాడని బూతుల్లేవు. వాళ్లు చేయని తప్పులు లేవు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని అవినీతి లేదు. ఒక రాజకీయ నేతగా నిజాలు మాట్లాడిన తనకు నోటీసులిస్తే ఏం చేయాలో, వాటిని ఎదుర్కోవాలో తనకు తెలుసనని బండి సంజయ్ అన్నారు.

# ఉస్మానియా ఆసుపత్రి గోషామహల్ స్టేడియానికి తరలింపు

సవాల్ చేస్తూ రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆసుపత్రికి బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, ఇది పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. ఆ స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో ఆసుపత్రి నిర్మాణం సరికాదని పేర్కొన్నారు. ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు చేసినట్లు అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కోర్టుకు తెలిపారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికి ఆసుపత్రి నిర్మాణం జరుగుతోందని ఆయన అన్నారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారు? ఇంకా ఎంత ఖాళీ స్థలం ఉంది? వంటి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరగా, అందుకు అనుమతిస్తూ తదుపరి విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది.

# వీధి కుక్కలపై సుప్రీంకోర్టు ఆదేశాలు

ఇది దశాబ్దాలుగా అనుసరిస్తున్న మానవతా, శాస్త్రీయ విధానాలకు తిరోగమనమని ఆయన మంగళవారం నాడు విమర్శించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "ఈ మూగజీవాలు తొలగించాల్సిన సమస్యలు కావు. అన్నింటినీ ఒకేసారి తరలించడం క్రూరమైన, అవివేకమైన చర్య. షెల్టర్లు, సంతాన నియంత్రణ (స్టెరిలైజేషన్), వ్యాక్సినేషన్, సామాజిక సంరక్షణ ద్వారా వీధులను సురక్షితంగా ఉంచవచ్చు. ప్రజల భద్రత, జంతు సంక్షేమం రెండూ సమాంతరంగా సాధ్యమే" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ప్రజల భద్రత, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై కుక్కల దాడుల గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు, సోమవారం ఈ ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పరిస్థితి తీవ్రంగా ఉందని వ్యాఖ్యానించింది. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఘజియాబాద్‌లోని మున్సిపల్ కార్పొరేషన్లు వెంటనే ఈ ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించింది. షెల్టర్లు లేనిచోట తక్షణమే నిర్మించి, 8 వారాల్లోగా నివేదిక సమర్పించాలని స్పష్టం చేసింది. కుక్కల తరలింపును అడ్డుకునే సంస్థలు లేదా వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే జంతు హక్కుల కార్యకర్తలు, జంతు ప్రేమికులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం ఇండియా గేట్ వద్ద ఆందోళనకు దిగిన పలువురిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ తీర్పు దిగ్భ్రాంతికరమని, జంతు జనన నియంత్రణ (2003) చట్టానికి విరుద్ధమని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ యానిమల్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్స్, పెటా వంటి సంస్థలు ఆరోపించాయి. కుక్కలను వాటి ప్రాంతాల నుంచి తరలిస్తే, ఆ ప్రదేశంలోకి వ్యాక్సిన్లు వేయని కొత్త కుక్కలు వచ్చి చేరతాయని, దీనివల్ల సమస్య మరింత పెరుగుతుందని ఆ సంస్థలు వాదిస్తున్నాయి. ఈ తీర్పుపై నివాస సంక్షేమ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తుండగా, జంతు ప్రేమికులు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

# బంగారంపై సుంకాలు ఉండవు

మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' లో ఒకే ఒక్క వాక్యంతో "బంగారంపై సుంకాలు ఉండవు!" అని పోస్ట్ చేశారు. దీంతో పసిడి వాణిజ్యంపై నెలకొన్న గందరగోళానికి తెరపడినట్లయింది. ఇటీవల స్విట్జర్లాండ్ నుంచి దిగుమతి అయ్యే 1 కిలోగ్రాము, 100 ఔన్సుల గోల్డ్ బార్స్‌పై అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం సుంకాలు విధించవచ్చని ఒక వార్త హల్‌చల్ చేసింది. ఈ వార్తలతో బంగారంపై దేశాలవారీగా సుంకాలు విధిస్తారేమోనన్న ఆందోళనలు మొదలయ్యాయి. ఈ రకం గోల్డ్ బార్స్‌ను కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో ఫ్యూచర్స్ కాంట్రాక్టుల కోసం, అలాగే ఆభరణాల తయారీ, పారిశ్రామిక అవసరాల కోసం ఎక్కువగా వినియోగిస్తారు. సుంకాలు విధిస్తే అంతర్జాతీయంగా బంగారం సరఫరాపై ప్రతికూల ప్రభావం పడుతుందని స్విస్ తయారీదారుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజా ప్రకటనతో మార్కెట్ వర్గాలు ఊపిరి పీల్చుకున్నాయి.

### చైనా టారిఫ్‌ల గడువు పొడిగింపు

బంగారంపై స్పష్టతనిచ్చిన సమయంలోనే, చైనాతో వాణిజ్య వివాదం విషయంలో ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. చైనా ఉత్పత్తులపై టారిఫ్‌ల గడువును మరో 90 రోజులు పొడిగిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. వాస్తవానికి ఈ గడువు ఆగస్టు 12వ తేదీ అర్ధరాత్రితో ముగియాల్సి ఉంది. అమెరికా సోయాబీన్స్ కొనుగోళ్లను నాలుగు రెట్లు పెంచాలని చైనాను కోరిన మరుసటి రోజే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# చందవరం సాగర్ కెనాల్లో యువకుడు గల్లంతు

దర్శి, : దొనకొండ మండలం చందవరం సాగర్ కెనాల్లో ఈతకు వెళ్లి పోలేపల్లికి చెందిన మను (18) అనే యువకుడు గల్లంతయ్యాడు.

అతడి కోసం పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. చీకటి పడటంతో రెస్క్యూ ఆపరేషన్ ఆగిపోయింది. గురువారం ఉదయం మరోసారి గాలింపు చేపడతామని అధికారులు తెలిపారు.

# వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది

కొండేపి: పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని మంత్రి స్వామి అన్నారు. టీడీపీ ఎమ్మెల్సీని హౌస్ అరెస్టు చేయడం ఎన్నికల పారదర్శకతపై అనుమానాలు పెంచుతుందని విమర్శించారు.

చాలా సంవత్సరాల తరువాత పులివెందులలో ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేస్తున్నారన్నారు. ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందనడానికే వైసీపీ 151 నుంచి 11 సీట్లకు పడిపోయిందని పేర్కొన్నారు.

# ఈసీకి సుప్రీం కోర్టు బ్రేకులు

అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. పౌరసత్వాన్ని నిర్ధారించడానికి బీహార్ ఓటర్ల నుంచి గుర్తింపు పత్రాలను కోరిన ఈసీ చర్యలకు ఈ విధంగా ప్రతిస్పందించింది. పిటిషనర్ల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ 'పౌరసత్వాన్ని నిర్ధారించడానికి ఈసీకి రాజ్యాంగ లేదా చట్టపరమైన అధికారం లేదు అన్నారు. 'ఐదు కోట్ల మంది పౌరసత్వాన్ని అనుమానించే వ్యవస్థ ఉండకూడదు' అని పేర్కొన్నారు. ఈసీపై ప్రతిపక్షాలు ఈ విషయంలో యుద్ధం ప్రకటించిన సంగతి తెలిసిందే."పౌరసత్వం అనేది భారత ప్రభుత్వం ముఖ్యంగా కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ పరిధిలోకి వస్తుంది, వారు ( ఎన్నికల కమిషన్ ) పౌరసత్వాన్ని నిర్ణయించడానికి ఆధార్ సరిపోదని అంటున్నారు కానీ పౌరసత్వాన్ని నిర్ణయించే అధికారం ఈసీకి లేదు గుర్తింపును మాత్రమే నిర్ధారించుకోవాలని కోర్టు చెప్పింది, కానీ ఐదు కోట్ల మంది పౌరసత్వాన్ని అనుమానిస్తున్నారు పౌరసత్వానికి పోలీసుగా ఉండటం ఈసీ పనికాదు" అని అభిషేక్ మను సింఘ్వీ వాదించారు. ఈ సమయంలో జోక్యం చేసుకున్న ధర్మాసనంలో న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పౌరసత్వానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తే ఓటర్ల జాబితా నుంచి పౌరులు కాని వారిని మినహాయించడం ఈసీ పరిధిలోది' అని ఎత్తి చూపారు. దీనికి సింఘ్వీ '"అవును! (నేను పౌరుడిని కాకపోతే) నాకు పౌరసత్వం లభించే వరకు నన్ను (ఓటర్ జాబితాలో చేరకుండా) అడ్డుకోవచ్చు, కానీ నేను ఇప్పటికే ఓటర్ల జాబితాలో ఉంటే ఈసీ ఎలా నిర్ణయిస్తుంది?' అని సింఘ్వీ బదులిచ్చారు. ధర్మాసనం స్పందిస్తూ 'ఐదు కోట్ల మంది ఓటర్లను చెల్లనివిగా ప్రకటిస్తే మేము ఇక్కడ ఎందుకు కూర్చున్నట్టు' అని వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టవిరుద్ధమని నిర్ధారణ అయితే వెంటనే నిలిపివేస్తామని ధర్మాసనం తేల్చిచెప్పింది. దీనికి ముందు ఆర్జేడీ లీడర్ మనోజ్ ఝా తరఫున ప్రముఖ లాయర్ కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో బతికున్న 12 మందిని చనిపోయినట్టు చూపిందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనికి ఈసీ తరఫున లాయర్ రాకేశ్ ద్వివేదీ బదులిస్తూ ఈ ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని వాదించారు. ఇటువంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని ఆయన అన్నారు. ప్రస్తుతం విడుదల చేసింది ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. దీంతో వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఈసీకి ధర్మాసనం సూచించింది. సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఉన్న ఓటర్లు ఎందరు? గతంలో మరణాల సంఖ్య, ఇప్పుడు మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు సంధించే అవకాశం ఉందని తెలిపింది. ఈసీపై ఆరోపణలు చేస్తోన్న ప్రతిపక్షాలకు సుప్రీంకోర్టు వ్యాఖ్యలు పెద్ద ఊరట. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇటీవల ఎన్నికల కమిషన్‌పై ఆటమ్ బాంబు పేల్చిన సంగతి తెలిసిందే. పార్లమెంట్, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరితంగా బీజేపీ గెలిచిందని, ఇందుకు ఈసీ కుట్రలు చేసిందని ఆరోపించారు. ఇప్పుడు బిహార్‌లోనూ గెలవడానికి అదే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

# 72 గంటలు అలర్ట్ మోడ్

ఖమ్మంలో 2 గంటల్లో 42 సెం.మీ వర్షం పడిందని అలాంటి పరిస్థితులను కూడా ఎదుర్కొనేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేసి 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. హైదరాబాద్ లో ప్రమాద స్థాయికి నీరు చేరిన చోట ప్రజలు వెళ్లకుండా పోలీసు సిబ్బంది అలెర్ట్ చేయాలని మూడు కమిషనరేట్ లలో ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోలలో అలర్ట్ చేయాలన్నారు. మన వ్యవస్థలో 24 గంటల్లో 2 సెం.మీ వర్షం ను దృష్టిలో ఉంచుకొని పట్టణాలు నిర్మాణం అయ్యాయని కానీ క్లౌడ్ బరస్ట్ సమయాల్లో పరిస్థితులను ఎదుర్కొనేలా సన్నద్ధం కావాల్సి ఉందన్నారు. పరిస్థితులనుబట్టి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాలని సీఎం సూచించారు. ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రం హెూమ్ చేసేలా చర్యలు తీసుకోవాలిని సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలన్నారు. అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి ప్రజలకు తక్షణ సమాచారం అందించాలన్నరు. తప్పుడు వార్తలతో భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయొద్దని మీడియా, సోషల్ మీడియాకు సూచించారు. సమాచార శాఖ మీడియాకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని రాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలన్నారు.

# రాజధాని ప్రగతి ప్రజలకు కనిపించాలి

జరగాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానిలో ఎల్పీఎస్ లే అవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయమూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్ట్ లు లాంటి ట్రంక్ ఇన్ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని 74 పనులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతి ప్రజలకు కనిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ నెలా అమరావతి పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని సీఎం అన్నారు. సమయం ప్రకారం పనులు పూర్తి కాకపోతే ఎందుకు కాలేదన్న అంశంపై సదరు కాంట్రాక్టు సంస్థతో పాటు అధికారులు కూడా బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. దీంతో పాటు రియల్ టైమ్ లో పనుల పురోగతిని కూడా పర్యవేక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఆటో పైలట్ మోడ్ లో పనులు జరగాలని సూచించారు.

### రైతులకు ఇబ్బంది లేని రీతిలో ప్లాట్ల బదిలీ

రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించి మాస్టర్ ప్లాన్ కూడా ప్రభావితం కాకుండా ఆయా సమస్యల్ని పరిష్కరించాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ వారం రోజుల్లోగా ఈ అంశాన్ని కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని పనులు జరగక పోవటంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామాగ్రి తుప్పు పట్టి పోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఇసుకను భర్తీ చేయాల్సిందిగా మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

### భూములిచ్చిన సంస్థలకు వేగంగా అనుమతులు

రాజధాని అమరావతిలో కార్యాలయాల నిర్మాణాలు చేపట్టనున్న వివిధ సంస్థలకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. బిట్స్ పిలానీ, ఎక్స్ ఎల్ఆర్ఐ తదితర సంస్థలకు త్వరితగతిన భూమిని కేటాయించాలని సూచించారు.

అలాగే ఇప్పటి వరకూ రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన 72 సంస్థలు ఏ మేరకు నిర్మాణాలు చేపడుతున్నాయో నిరంతరం పర్యవేక్షించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సంస్థలకు స్థలం ఇచ్చేస్తేనే పని పూర్తి కాదని వీటికి అనుసంధానంగా పెట్టుబడులు, వెంచర్లు కూడా రావాలన్నారు. ఒక్కో ఇటుకా పేరిస్తేనే రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని సీఎం అన్నారు. రాజధాని నగరంలో పెట్టుబడులతో పాటు నగరాభివృద్ధి కూడా జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. పెద్ద ప్రాజెక్టులను సీబీఎన్ మాత్రమే సమర్ధంగా చేయగలుగుతారని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీ కూడా చెప్పారని.. ఈ క్రెడిబిలిటికి నష్టం కలగకుండా చూడాలన్నారు. అమరావతిలో స్పోర్ట్ సిటీ, పర్యాటక ప్రాజెక్టులు, ఎయిర్ పోర్ట్, బయోటెక్నాలజీ, విద్యాసంస్థలు, ఆస్పత్రులు ఇలా వివిధ రంగాల్లో పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు.

### ఎకానమీ, ఎంప్లాయిబిలిటీ, లివబులిటీ లక్ష్యం

కేవలం భవనాల అభివృద్ధితో మాత్రమే రాజధాని నగరం పూర్తి కాదని ఆర్థిక కార్యకలాపాలు కూడా పెద్ద ఎత్తున రావాల్సి ఉందని తెలిపారు. నిర్మాణాలను పూర్తి చేసి రాజధాని నగరంగా విజిబిలిటీ వస్తే పెట్టుబడిదారులు వచ్చి ఆర్థికంగా పరిపుష్టం అవుతుందన్నారు. తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగటంతో పాటు నివాస యోగ్యమైన నగరంగా అమరావతి మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

నాలెడ్జి ఎకానమీ, స్టార్టప్స్ లాంటి ఎకో సిస్టం కూడా రాజధాని నగరంలో కల్పించాలని సూచించారు. దేశంలోని అత్యుత్తమ పది రియల్ ఎస్టేట్ కంపెనీలను కూడా ఆహ్వానించి ఇక్కడ ప్రాజెక్టులు చేపట్టేందుకు అవకాశం కల్పించాలని సీఎం పేర్కొన్నారు. రాజధాని నగరాన్ని గ్రీన్ ఎనర్జీ కారిడార్ గా మార్చేందుకు ఈవీ వాహనాలను ప్రోత్సహించాలన్నారు. సీడ్ కేపిటల్,క్యాపిటల్ సిటీ, కేపిటల్ ఏరియా ప్రాంతాల్లో గాలి నాణ్యత ఎలా ఉందో కూడా నమోదు చేసి వివరాలు ప్రదర్శించాలని అధికారులకు సూచించారు.

# వీడిన బాలిక మిస్సింగ్ కేసు మిస్టరీ

గిద్దలూరు, : రాచర్ల మండలం అనుమలవీడులోని పాఠశాల వద్ద ఇవాళ ఉదయం ఓ బాలిక కిడ్నాప్‌కు గురైంది.

కారులో వచ్చిన దుండగులు ఆమెను అపహరించారు. బాలిక తల్లి ఫిర్యాదుతో సీఐ రామకోటయ్య, ఎస్సై కోటేశ్వరరావు నేతృత్వంలో పోలీసులు వెంటనే స్పందించారు. ఎస్పీ దామోదర్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టగా, పోలీసుల భయంతో దుండగులు దేవరాజు గట్టు వద్ద బాలికను వదిలేసి పారిపోయారు.

# అన్నదమ్ములకు మంత్రి పదవి ఇస్తే తప్పేంటి.?

చేయటం లేదని బహిరంగంగానే ఘాటు వాఖ్యలు చేస్తున్నారు. తాజాగా మరోసారి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మునుగోడు నియోజవర్గంలోని ఎలగలగూడెంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. తన అన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మంత్రి పదవి ఉంటే తనకు మంత్రి పదవి ఇవ్వకూడదనే రూల్ ఉందా? అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు మాట ఇచ్చే టైంలో ఈ విషయం తెలియదా అని నిలదీశారు. 'మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే రాజగోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టే. నాకు అన్యాయం జరిగితే ఫర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని గత ప్రభుత్వానికి చెప్పినా ఇప్పుడు కూడా చెప్తున్నా మీరు మాటిచ్చారు. ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ అప్పటి వరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా నిధుల విడుదలను ఆపొద్దు. ఇస్తామన్నమాట ఆలస్యమైంది, సమీకరణాలు కుదరడం లేదు అంటున్నారు. సమీకరణాలు ఎందుకు కుదరటం లేదు? ఎవరు అడ్డుకుంటున్నారు రాకుండా.? నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా? మేము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని' అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. 'పార్లమెంట్ ఎన్నికల సమయంలో రెండోసారి ప్రామిస్ చేసినప్పుడు మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నామని తెలియదా? ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉంది. 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండడం తప్పా?' అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.'అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే, ఇద్దరం గట్టి వాళ్లమే ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి.? ఆలస్యమైనా సరే నేను ఓపిక పడుతున్నా. ఈ ప్రాంతానికి అన్యాయం చేయొద్దు మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి. భువనగిరి నుంచి ఎంపీగా పని చేశాను, నల్గొండ జిల్లాకు ఎమ్మెల్సీగా పని చేశాను, నల్గొండ జిల్లాలో ఉన్న నియోజకవర్గాలలో మునుగోడు నియోజకవర్గం వెనుకబడి ఉంది. ఆ భగవంతుడు ఏ పదవి ఇచ్చినా మునుగోడు ప్రజల కోసమే కానీ నా కోసం కాదు' అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# సీబీఐకి లాయర్ వామనరావు దంపతుల హత్య కేసు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) గట్టు వామన రావు దంపతుల కేసు విచారణ జరిపిన సుప్రీంకోర్టులో కీలక తీర్పు వెలువరించింది. లాయర్ గట్టు వామనరావు దంపతుల కేసును సిబిఐ కి బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు. తన కొడుకు, కోడళ్ళ హత్య కేసును సిబిఐకి బదిలీ చేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు గట్టు కిషన్ రావు. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎస్ కే సింగ్ ల ధర్మాసనం కేసు విచారణ జరిపింది. గట్టు కిషన్ రావు తరఫున సీనియర్ అడ్వకేట్ మేనక గురుస్వామి, చంద్రకాంత్ లు వాదనలు వినిపించారు. లాయర్ దంపతుల హత్య కేసును తిరిగి విచారణ జరపాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. అదే సమయంలో పిటిషనర్ గట్టు కిషన్ రావుకు భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించింది. ఫిబ్రవరి 17 ,2021లో వామన్ రావు దంపతులు నడిరోడ్డు పై హత్యకు గురయ్యారు. పెద్దపల్లి జిల్లాలో కారులో వెళ్తుండగా కొందరు దుండగులు గట్టు వామన్ రావు దంపతులను అడ్డగించి అంతా చూస్తుండగానే నడిరోడ్డుపై దారుణంగా హత్య చేశారు. ఈ కేసును సిబిఐ కి అప్పగించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది.

### వామనరావు దంపతుల హత్య కేసులో సంచలన విషయాలు

పెద్దపల్లి జిల్లా కలవచర్ల వద్ద హైకోర్టు న్యాయవాదులు వామనరావు, నాగమణిలను దుండగులు నాలుగేళ్ల కిందట దారుణహత్య కావడంతో ఆ సమయంలో దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ హత్యకు సంబంధించి పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. లాయర్ గట్టు వామనరావు దంపతులు తమ హత్యకు కొన్ని రోజుల ముందే తమకు ప్రాణహాని ఉందని హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ ద్వారా తెలియజేశారు. అప్పటినుంచి వారిపై బెదిరింపులు, ఒత్తిడి కొనసాగింది. శీలం రంగయ్య లాకప్ డెత్ కేసులో లాయర్ వామనరావు, నాగమణి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఆ కేసును వాపస్ తీసుకోవాలని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు వారిని బెదిరించారు.అంతేగాక, రామగుండం సీపీ సత్యనారాయణతో లాయర్ వామనరావు దంపతులకు వాగ్వాదం జరిగినట్లు సమాచారం. అదే సమయంలో అప్పటి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుపై వామనరావు పలు కేసులు వాదిస్తూ ఉండటం ఏకంగా దంపతుల హత్యకు ప్రధాన కారణమై ఉండొచ్చన్న ఆరోపణలు ఉన్నాయి. ఆపై వామనరావు మరణించేముందు చివరిక్షణంలో ఇచ్చిన వాంగ్మూలంలో, తనపై కుంట శ్రీను దాడి చేశాడని వెల్లడించారు. కుంట శ్రీను ఆ సమయంలో మంథని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ కేసులో ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారని రామగుండం సీపీ తెలిపారు. కానీ ఆ కేసులో నిందితులను సకాలంలో అరెస్ట్ త్వరితగతిన విచారణ జరపలేదని విమర్శలు వచ్చాయి.

# అజహర్‌కే జూబ్లిహిల్స్ అసెంబ్లీ టిక్కెట్.?

పార్టీ నేతలకు అపాయింట్ మెంట్లు ఇవ్వడం లేదు. కానీ అజహరుద్దీన్ కు ఇచ్చారు. ఫోటోలు దిగారు. రాహుల్ గాంధీ కూడా అజహర్‌తో మాట్లాడారు. మర్యాదపూర్వకంగా కలిసిన అసెంబ్లీ ఎన్నికల టిక్కెట్ అంశంపై హామీ పొంది ఉంటారని భావిస్తున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లిహిల్స్ లో నుంచి మహ్మద్ అజహరుద్దీన్ పోటీ చేశారు. టిక్కెట్ ను చివరి క్షణంలో ఖరారు చేయడంతో పదహారు వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. చివరి క్షణంలో టిక్కెట్ కేటాయించినా గట్టి పోటీ ఇచ్చానని ఈ సారి తాను విజయం సాధిస్తానని అజహరుద్దీన్ అంటున్నారు. ఇటీవల ఆయన తానే పోటీ చేస్తానని ప్రకటించారు. తమ పార్టీలోనే ఉన్న కొంతమంది వ్యక్తులు కావాలని కొన్ని పత్రికల్లో, మీడియా మాధ్యమాల్లో, వెబ్ సైట్ల లో తప్పుడు వార్తలు రాయిస్తున్నారని, తనకు టికెట్ ఇవ్వడం లేదని ప్రచారం చేస్తున్నారని ఈ విషయాన్ని కూడా తాను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో నమ్మకంగా ఉన్న తనకు ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసి వేణు గోపాల్ ఆశీస్సులు ఉన్నాయని అన్నారు. దానికి తగ్గట్లుగానే హైకమాండ్ తో అజహర్ భేటీ అయ్యారు.జూబ్లిహిల్స్ టిక్కెట్ రేసులో నాంపల్లి నాయకుడు ఫిరోజ్ ఖాన్, ఇర్ఫాన్ అజీజ్, ఫహీమ్ కురేషీ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్ లో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మైనార్టీ ఎమ్మెల్యే కూడా లేరు. జూబ్లిహిల్స్ నుంచి మైనార్టీ నేతకే చాన్స్ ఇవ్వనున్నారు. ఈ సారి మజ్లిస్ మద్దతు కూడా లభించడం ఖాయం కావడంతో ఇక్కడ గెలిచే వారికి మంత్రి పదవి వస్తుందని భావిస్తున్నారు. అందుకే పోటీ మరింత తీవ్రంగా ఉంది. ఈ పోటీలో హైకమాండ్ తో ఉన్న పరిచయాలతో అజహద్దీన్ ముందుకు వెళ్తున్నట్లుగా కనిపిస్తున్నాయి.జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యం అయింది. ఆయన వరుసగా మూడు సార్లు విజయం సాధించారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని పట్టుదలగా ఉంది. ఇప్పటికే కాంగ్రెస్ తరపున పార్టీ నేతలు పని ప్రారంభించారు. ఇంచార్జుల్ని నియమించారు. ఇప్పటికీ పలుమార్లు బూత్ స్థాయి లో, డివిజన్ స్థాయిలో సమావేశాలు సైతం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పార్టీ నేతలను సమన్వయం చేసుకుని ముందుకు వెళ్తున్నారు.

# ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలి

కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మన దగ్గర అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళుతున్నారని సీఎం అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వే చేపట్టాలని సీఎం సూచించారు. కలెక్టర్లు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో పెద్ద నగరమైన వరంగల్‌లో జూ ను ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు సీఎం ఆర్ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలని సీఎం సూచించారు. అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల విషయంలో అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీఎం సూచించారు.

కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులను సాధ్యమైనంత త్వరగా సాధించాలన్నారు. అడవుల్లో వన్య ప్రాణుల సంరక్షణ, వాటి కదలికలను గమనించేందుకు ఏర్పాటు చేసిన కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలని సీఎం ఆదేశించారు. అటవీ శాఖలో అధికారుల కొరతపైనా సీఎం ఆరా తీశారు. రాష్ట్రానికి తగిన సంఖ్యలో ఐఎఫ్ఎస్ అధికారుల కేటాయింపుపై కేంద్రంతో సంప్రదించాలని సీఎస్‌కు సూచించారు. అటవీ శాఖలో ప్రమోషన్లు ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖలో ఉత్తమ పని తీరు కనబర్చుతున్న వారికి అవార్డులను ఇచ్చే ప్రక్రియను పునరుద్ధరించాలని సీఎం సూచించారు. సమీక్షలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, పీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఎలుసింగ్ మేరు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పిస్తా హౌస్ రెస్టారెంట్‌లో ఈగలు, బొద్దింకలు



- పిస్తా హౌస్ రెస్టారెంట్లపై ఫుడ్‌సేఫ్టీ అధికారుల కొరడా
- వెలుగులోకి దారుణమైన విషయాలు
- ఈగలు, బొద్దింకలు, కిచెన్‌లో అపరిశుభ్ర పరిసరాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హలీం, బిర్యానీ అంటే నగరవాసులకే కాక సెలబ్రిటీలకు కూడా టక్కున గుర్తుకు వచ్చే పేరు పిస్తా హౌస్. ఇక్కడ ఏడాదంతా హలీమ్ దొరుకుతుంది. అలానే పిస్తా హౌస్ బిర్యానీ కూడా చాలా ఫేమస్. రుచికరమైన, నాణ్యమైన ఫుడ్ అంటే పిస్తా హౌస్ అని నమ్మే వారు మనలో చాలా మంది ఉన్నారు. పిస్తా హౌస్ నుంచి ఆర్డర్ చేసే ఫుడ్, అక్కడ తినే ఆహారం చాలా నాణ్యమైనదిగా ఉంటుందని చాలా మంది ఇన్ని రోజులుగా నమ్ముతూ వస్తున్నారు. అయితే అలాంటి వారి నమ్మకం వమ్మయ్యింది. పిస్తా హౌస్ కూడా ఇతర రెస్టారెంట్లకు ఏమాత్రం తీసిపోదని అక్కడ పరిస్థితులు కూడా దారుణంగా ఉన్నాయని తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో బయపడింది.హైదరాబాద్‌లోని ఫేమస్ రెస్టారెంట్ల జాబితాలో పిస్తా హౌస్ పేరు ముందు వరుసలో ఉంటుంది. ఇక్కడ హలీమ్‌కు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. దీన్ని విదేశాలకు కూడా పంపిస్తుంటారు. రుచికరమైన, నాణ్యమైన ఆహారానికి కేరాఫ్ అడ్రెస్‌లా భావించే పిస్తా హౌస్ రెస్టారెంట్ లోపల దారుణమైన దృశ్యాలు వెలుగు చూశాయి. తాజాగా మంగళవారం నాడు తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు








పిస్తా హౌస్ రెస్టారెంట్లలో పెద్ద స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. మొత్తం 25 పిస్తా హౌజ్ బ్రాంచ్‌లలో తనిఖీలు చేసిన అధికారులు వాటిలో 23 చోట్ల శాంపిల్స్ సేకరించారు.ఫుడ్ సెఫ్టీ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆహార నాణ్యత విషయంలో రెస్టారెంట్ యాజమాన్య ఫుడ్ సేఫ్టీ నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. మంగళవారం జరిపిన తనిఖీల్లో అనేక దారుణ విషయాలు వెలుగులోకి వచ్చాయి. మరీ ముఖ్యంగా కిచెన్ పరిసరాలు చాలా అపరిశుభ్రంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

కిచెన్‌లో ఎక్కడ పడితే అక్కడ ఈగలు వాలుతున్నాయని ఎలుకలు ఇష్టారాజ్యంగా తిరుగుతున్నాయని బొద్దింకలు కూడా ఉన్నాయని నిర్ధారించారు.అలానే మాంసాహార వంటకాల్లో నిషేధిత సింథటిక్ ఫుడ్ కలర్స్ వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పైగా నాన్ వెజ్ ఆహారాన్ని నిల్వ ఉంచడానికి తుప్పు పట్టిన ఫ్రిడ్జ్‌లు వాడుతున్నారని గుర్తించారు. అలానే కూరగాయలను కట్ చేయడం కోసం తుప్పు పట్టిన కత్తులను వాడుతున్నారని అధికారులు తెలిపారు. పిస్తా హౌస్‌లో వెలుగు చూసిన ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవడానికి అధికారులు రెడీ అవుతున్నారు. ఆహార నాణ్యత విషయంలో నిబంధనలు పాటించని రెస్టారెంట్లు, హోటళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు మరోసారి హెచ్చరించారు.

## కేంద్ర బలగాల భద్రతతో రీపోలింగ్ నిర్వహించాలి

నడిపిస్తున్నారని, ముఖ్యమంత్రిగా తనకున్న అధికారాన్ని దుర్వినియోగంచేస్తూ, అధికారులను చెప్పుచేతల్లోకి తీసుకుని, పోలీసులను వాడుకుని, ఈ ఎన్నికను తీవ్రవాదుల మాదిరిగా హైజాక్ చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా గాయపరిచిన ఈరోజు నిజంగా ఒక బ్లాక్ డే అని జగన్ అభివర్ణించారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలను రద్దు చేయాలని, కేంద్ర బలగాల ఆధీనంలో తిరిగి ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు.

### పోలీసుల సాయంతో రిగ్గింగ్

చంద్రబాబు ప్రభుత్వం క్షుద్ర రాజకీయానికి తెరలేపిందని జగన్ విమర్శించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా, పలు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను ఓటర్లకు దూరంగా మార్చారని ఆరోపించారు. "నిన్న రాత్రి నుంచే బయట ప్రాంతాలకు చెందిన వందలాది మంది టీడీపీ కార్యకర్తలు గ్రామాల్లోకి చొరబడి, తెల్లవారుజాము నుంచే బూత్‌లను ఆక్రమించుకున్నారు. మా ఏజెంట్లపై, మహిళలపై దాడులు చేసి, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి తరిమికొట్టారు. ఓటర్ల నుంచి స్లిప్పులు లాక్కుని దొంగ ఓట్లు వేయించారు," అని జగన్ వివరించారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులే టీడీపీ నేతల అక్రమాలకు దగ్గరుండి కాపలా కాశారని, డీఐజీ కోయ ప్రవీణ్ వంటి అధికారులు ఈ అక్రమాలను ప్రోత్సహించారని ఆయన ఆరోపించారు.

### పాలనలో విఫలమయ్యే ఈ అరాచకాలు

తన 15 నెలల పాలనలో చంద్రబాబు అన్ని రంగాల్లోనూ విఫలమయ్యారని, ప్రజల మద్దతు కోల్పోయారనే భయంతోనే ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని జగన్ విమర్శించారు. "వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలను నాశనం చేశారు. విద్యార్థులకు ట్యాబులు, విద్యా దీవెన వంటి పథకాలను రద్దు చేశారు. కరెంట్ ఛార్జీల బాదుడు, ఇసుక, మట్టి, లిక్కర్ మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. ఇలాంటి పాలన చేస్తున్న చంద్రబాబుకు ప్రజలు ఎందుకు ఓట్లు వేస్తారు? ఆ నమ్మకం లేదు కాబట్టే ఈ అరాచకాలకు దిగారు," అని ఆయన అన్నారు.

### ఎన్నికలు రద్దు చేసి, మళ్లీ నిర్వహించాలి

రెండు చిన్న జడ్పీటీసీ స్థానాల కోసం ఇంతగా దిగజారాల్సిన అవసరం ఏముందని జగన్ ప్రశ్నించారు. 2017 నంద్యాల ఉప ఎన్నికలో కూడా ఇలాగే అక్రమాలు చేసి గెలిచినా, ఏడాదిన్నర తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు టీడీపీని చిత్తుగా ఓడించారని గుర్తుచేశారు. పులివెందుల ప్రజలు కూడా భవిష్యత్తులో చంద్రబాబుకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ ఎన్నికల అక్రమాలపై తమ వద్ద ఉన్న ఆధారాలతో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఈ అన్యాయాన్ని నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు.

## తెలంగాణలో 13 పార్టీల గుర్తింపు రద్దు

అందించింది. ఈసీఐ గుర్తింపు రద్దు చేసిన వాటిల్లో పలు జిల్లాలకు చెందిన పార్టీలు ఉన్నాయి. కేవలం తెలంగాణలోనే కాక దేశవ్యాప్తంగా రెండు విడతల్లో కలిపి 810 రాజకీయ పార్టీల గుర్తింపును ఈసీ రద్దు చేసింది. మొదటి లిస్ట్‌లో 334, 2వ జాబితాలో 476 పార్టీల పేర్లను ప్రకటిస్తూ వాటి గుర్తింపు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. కేంద్రం ఎన్నికల సంఘం గుర్తింపు రద్దు చేసిన పార్టీల్లో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 44 పార్టీలున్నాయి. ఇక తెలంగాణ విషయానికి వస్తే మొదటి జాబితాలో 13, రెండో లిస్ట్‌లో 9 మొత్తం 22 పార్టీలున్నాయి.తెలంగాణలో మొదటి జాబితాలో రద్దు చేసిన పార్టీల జాబితాలో తెలంగాణ లోక్‌సత్తా పార్టీ, యువ పార్టీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ, యువ తెలంగాణ పార్టీ, నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్, బహుజన సమాజ్‌పార్టీ(అంబేద్కర్–ఫులే), జాతీయ మహిళా పార్టీ, తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ, జాగో పార్టీ, ఇండియన్ మైనార్టీస్ పొలిటికల్ పార్టీ, తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ, తెలంగాణ ప్రజా సమితి( కిశోర్‌రావు, కిషన్), తెలంగాణ మైనార్టీస్ ఓబీసీ రాజ్యం, నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ తదితర పార్టీలున్నాయి. వీటన్నింటి గుర్తింపు రద్దు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది.ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా గత ఆరు సంవత్సరాలుగా అనగా 2019 నుండి ఇప్పటి వరకు నిర్వహించిన ఒక్క ఎన్నికలో కూడా ఈ పార్టీలు పోటీ చేయలేదు. దీంతో వాటిని జాబితా నుండి తొలగించడానికి ఈసీ చర్యలు చేపట్టింది. ఎన్నికల వ్యవస్థను అత్యంత పారదర్శకంగా మార్చడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ తెలిపింది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నమోదైన రాజకీయ పార్టీలు ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారైనా సరే ఏదైనా ఎన్నికల్లో పోటీ చేయాలి. కానీ ఇప్పుడు తొలగించిన పార్టీలు ఈ నిబంధనను ఉల్లంఘించాయి. దీంతో ఈసీ వీటి గుర్తింపును రద్దు చేసింది. కొన్ని పార్టీల విషయానికి వస్తే అవి నమోదు చేసుకునే సమయంలో ఇచ్చిన చిరునామాలలో ప్రస్తుతం అందుబాటులో లేవు. ఈసీ అధికారులు ఈ విషయాన్ని నిర్ధారించుకుని ఆ తర్వాతనే సదరు పార్టీల గుర్తింపు రద్దు చేశారు. అలానే గుర్తింపు రద్దైన పార్టీల్లో కొన్ని ప్రజాప్రాతినిధ్య చట్టం–1951తో పాటుగా ఆదాయపన్ను చట్టం–1961 నిబంధనలను ఉల్లంఘించాయి. దీంతో ఈసీ ఆ పార్టీల గుర్తింపును రద్దు చేస్తూ ప్రకటన చేసింది.

### కస్టమర్ల ముసుగులో వచ్చి

## మేనేజర్ పై కాల్పులు

శేరిలింగంపల్లి, : చందానగర్ లోని ఖజానా జ్యువెలరీ షాప్ అసిస్టెంట్ మేనేజర్ పై మంగళవారం ఉదయం కస్టమర్ల ముసుగులో వచ్చిన దుండగులు కాల్పులు జరిపారు. ఉదయం 10:30 గంటలకు షాప్ తెరిచిన వెంటనే మాస్క్ లు ధరించి వచ్చిన ఆరుగురు, ఏడుగురు వ్యక్తులు లాకర్ తాళాలు ఇవ్వాలని బెదిరించారు. మేనేజర్ నిరాకరించడంతో, వారిలో ఒకరు అసిస్టెంట్ మేనేజర్ సతీష్ తొడపై కాల్పులు జరిపి, నగదు, నగలు దోచుకుని పారిపోయారు. ఈ ఘటన భాగ్యనగరంలో కలకలం రేపింది.

## వినాయక గంజ్ గణపతి ఆలయంలో ఘనంగా శ్రావణ సంకష్ట హర చతుర్థి పూజలు

షాద్‌నగర్, : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని వినాయక గంజ్ గణపతి దేవాలయంలో శ్రావణ మాసం అంగారక సంకష్ట హర చతుర్థి పూజలు మంగళవారం వైభవంగా జరిగాయి. పూజల అనంతరం శివయ్యకు ప్రత్యేక అర్చన, అభిషేకం నిర్వహించారు. అన్నదాత భగవాన్ దాస్ మాలాని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పూజల్లో సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మల గారి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకుడు వన్నాడ వెంకటేష్ గౌడ్, మురళీమోహన్ (అప్పి), మహిళలు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో ఉన్న కుటుంబానికి

## వైసీపీ నాయకుల భరోసా

చీపురుపల్లి, : చీపురుపల్లి కొత్త అగ్రహారంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాన్ని విజయనగరం జిల్లా వైఎస్ఆర్సీపీ ప్రచార వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. వారికి అండగా ఉంటామని, ఏ కష్టం వచ్చినా అర్ధరాత్రి అయినా సహాయం చేస్తామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధి పతివాడ రాజారావు, కో–ఆప్షన్ మెంబెర్ మహమ్మద్ ముజకీర్, శివాలయం డైరక్టర్ బలగ రమేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రైతుల మ్యుటేషన్, రీసర్వే లోపాలపై చర్చ

విజయనగరం, : ఎస్ కోట మండలం తిమిడిలో మంగళవారం రెవెన్యూ గ్రామసభ సర్పంచ్ వబ్బిన త్రినాధమ్మ అధ్యక్షతన జరిగింది. రైతులు తమ భూములకు మ్యుటేషన్ చేయించుకొని ఆన్లైన్ చేసుకోవాలని ఉప తాసిల్దార్ కీర్తి సూచించారు. గత రీసర్వేలో లోపాలున్నాయని, వాటిని సవరించాలని జనసేన నాయకులు వబ్బిన సన్యాసినాయుడు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధర్మారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### బొబ్బిలిలో ఘనంగా ఏఐఎస్ఎఫ్

## 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బొబ్బిలి, : బొబ్బిలి పట్టణంలో మంగళవారం, ఏఐఎస్ఎఫ్ తన 90వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ, 'చదువుతూ పోరాడు. చదువుకై పోరాడు' అనే నినాదంతో విద్యా రంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందని తెలిపారు. దేశ ప్రగతి కోసం ఏఐఎస్ఎఫ్ ఎల్లప్పుడూ పోరాట మార్గాన్నే ఎంచుకుందని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కస్టమర్ల ముసుగులో వచ్చి

## మేనేజర్ పై కాల్పులు

శేరిలింగంపల్లి, : చందానగర్ లోని ఖజానా జ్యువెలరీ షాప్ అసిస్టెంట్ మేనేజర్ పై మంగళవారం ఉదయం కస్టమర్ల ముసుగులో వచ్చిన దుండగులు కాల్పులు జరిపారు. ఉదయం 10:30 గంటలకు షాప్ తెరిచిన వెంటనే మాస్క్ లు ధరించి వచ్చిన ఆరుగురు, ఏడుగురు వ్యక్తులు లాకర్ తాళాలు ఇవ్వాలని బెదిరించారు. మేనేజర్ నిరాకరించడంతో, వారిలో ఒకరు అసిస్టెంట్ మేనేజర్ సతీష్ తొడపై కాల్పులు జరిపి, నగదు, నగలు దోచుకుని పారిపోయారు. ఈ ఘటన భాగ్యనగరంలో కలకలం రేపింది.

వినాయక గంజ్ గణపతి ఆలయంలో ఘనంగా శ్రావణ సంకష్ట హర చతుర్థి పూజలు

షాద్‌నగర్, : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని వినాయక గంజ్ గణపతి దేవాలయంలో శ్రావణ మాసం అంగారక సంకష్ట హర చతుర్థి పూజలు మంగళవారం వైభవంగా జరిగాయి. పూజల అనంతరం శివయ్యకు ప్రత్యేక అర్చన, అభిషేకం నిర్వహించారు. అన్నదాత భగవాన్ దాస్ మాలాని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పూజల్లో సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మల గారి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకుడు వన్నాడ వెంకటేష్ గౌడ్, మురళీమోహన్ (అప్పి), మహిళలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉన్న కుటుంబానికి

వైసీపీ నాయకుల భరోసా

చీపురుపల్లి, : చీపురుపల్లి కొత్త అగ్రహారంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాన్ని విజయనగరం జిల్లా వైఎస్ఆర్సీపీ ప్రచార వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. వారికి అండగా ఉంటామని, ఏ కష్టం వచ్చినా అర్ధరాత్రి అయినా సహాయం చేస్తామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధి పతివాడ రాజారావు, కో–ఆప్షన్ మెంబెర్ మహమ్మద్ ముజకీర్, శివాలయం డైరక్టర్ బలగ రమేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

రైతుల మ్యుటేషన్, రీసర్వే లోపాలపై చర్చ

విజయనగరం, : ఎస్ కోట మండలం తిమిడిలో మంగళవారం రెవెన్యూ గ్రామసభ సర్పంచ్ వబ్బిన త్రినాధమ్మ అధ్యక్షతన జరిగింది. రైతులు తమ భూములకు మ్యుటేషన్ చేయించుకొని ఆన్లైన్ చేసుకోవాలని ఉప తాసిల్దార్ కీర్తి సూచించారు. గత రీసర్వేలో లోపాలున్నాయని, వాటిని సవరించాలని జనసేన నాయకులు వబ్బిన సన్యాసినాయుడు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధర్మారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న


# మృతుల కుటుంబాలకు

## చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శ..! ప్రగాఢ సంతాపం...!!



వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామానికి చెందిన మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు పొన్నం లచ్చయ్య కూతురు,అదే గ్రామానికి చెందిన పొన్నం హనుమయ్య,చేను వైష్ణవి, అలాగే చెక్కపల్లి గ్రామానికి చెందిన లక్కం దేవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బాధిత కుటుంబాలను వ్యక్తిగతంగా పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శలో వారి వెంట మండల అధ్యక్షుడు గోస్కుల రవి, మాజీ ఉప సర్పంచ్ పొన్నం మహేష్, బండారి శ్రీనివాస్, పొన్నం ప్రశాంత్, పులి దేవయ్య, నేదురి సంతోష్, ఏస పరుశరాములు, నేరెళ్ల నరసయ్య, తిరుపతిరావు, తలారి రవి, ఎడపల్లి మహేష్, మాజీ సర్పంచ్‌లు సుమన్, తిరుపతి, సీనియర్ నాయకులు పసుల అంజి, గుడిసె దేవరాజు, గోపు మధు తదితరులు పాల్గొన్నారు.

## మంథని మండల టిఎల్ఎం మేళా ను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని (ప్రశ్న న్యూస్) మంథని మండల ప్రాథమిక స్థాయి లో భోధించే ఉపాధ్యాయు లచే ఏర్పాటు చేసిన టిఎల్ఎం మేళా ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న ప్రారంబించారు. ఈ సందర్భంగా మంథని మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు తాము తయారు చేసిన భోదనాభ్యసన ఉపకారణాలను ప్రదర్శించారు. తదుపరి జరిగిన కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ మంథని మండలంలో ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనాభ్యాసన పరికరాల మేళా ప్రదర్శన చాలా బాగుందని, మండల విద్యాశాఖ చాలా కృషి చేస్తూ మండలంలో ఉత్తమ విద్యార్థులను తయారు చేస్తుందని అన్నారు. కార్యక్రమానికి పరిశీలకులుగా విచ్చేసినటువంటి అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్ మాట్లాడుతూ టిఎల్ఎం తయారీ ని చూస్తే ఇక్కడ ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో ఎంతగా కృషి చేస్తున్నారు తెలిసిపోతున్నదని కొనియాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సభ్యులు శశిభూషణ్ కాచే , ఆర్టిఐ సభ్యులు మంథని సురేష్, మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు జె. సురేష్ కుమార్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోసం శ్రీనివాస్, డిఆర్పి ప్రవీణ్, మండల రిసోర్స్ పర్సన్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రవాణా శాఖలో కేసులు, వసూళ్లపై

# వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష

- రవాణా శాఖ వసూళ్లు లక్ష్యానికి మించి 151 శాతం సాధన
- టాక్స్ చెల్లించని 5088 వాహన యజమానులకు రవాణా శాఖ హెచ్చరిక
- రవాణా శాఖ కమీషనర్ కు నివేదించిన జిల్లా రవాణా శాఖ అధికారి : లక్ష్మణ్
- జిల్లా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ : వంశీధర్



సిరిసిల్ల / వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో రాష్ట్ర రవాణా శాఖ కమీషనర్ సురేంద్ర మోహన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి వరకు వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశం జరిగింది. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్,జిల్లా మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్, కార్యాలయ నిర్వాహకురాలు కల్పన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో వాహనాలపై ఇప్పటివరకు 293 కేసులు నమోదు చేసినట్లు సమావేశంలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన రూ. 64 లక్షల వసూళ్ల లక్ష్యాన్ని 100 శాతం సాధించగా, టాక్స్, పెనాల్టీ,కాంపౌండింగ్ ఫీజుల ద్వారా మొత్తం రూ. 96,96,465 వసూలు చేసి, లక్ష్యంపై 151శాతం వసూళ్లు సాధించినట్లు వివరించారు. టాక్స్ చెల్లించని ట్రాక్టర్లు, ట్రైలర్లు సహా 5,088 సరుకు రవాణా వాహనాలు జిల్లాలో ఉన్నట్లు గుర్తించామని, వీటి యజమానులు స్వచ్ఛందంగా టాక్స్ చెల్లిస్తే పెనాల్టీ ఉండదని, అయితే అధికారులు పట్టుకుంటే 200 శాతం జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. అదేవిధంగా అన్ని సరుకు రవాణా వాహనాలు భీమా, కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్,వాహన పత్రాలు,చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం తప్పనిసరి అని సూచించారు. 15 సంవత్సరాలు దాటిన సొంత ద్విచక్ర వాహనాలు,కార్ల యజమానులు గ్రీన్ టాక్స్, వాహన భీమా,కాలుష్య పత్రాలు సమకూర్చుకొని, వాహనాలను పునరుద్ధరించుకోవాలని సూచించినట్లు రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ కు వీడియో కాన్ఫరెన్స్ లో నివేదించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ వెల్లడించారు.

## నులిపురుగుల్ని నులిమేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) తొట్టంబేడు, మండల వ్యాప్తంగా మంగళవారం నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వైద్యాధికారి లహరి తెలిపారు. అందులో భాగంగా తొట్టంబేడు మండలం సాంబయ్యపాలెం హై స్కూల్ మరియు అన్ని అంగన్వాడి పాఠశాలలు మరియు ఎలిమెంటరీ పాఠశాలలు, హైస్కూల్లో ఉన్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ నులుపురుగుల ఆల్బెండజోల్ మాత్రలు మాత్రలు పిల్లలందరికీ మింగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి లహరి మాట్లాడుతూ. నులిపురుగులు పిల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. పిల్లల్లో నులిపురుగులు నిర్మూలించి రక్తహీనత నివారణ,శారీరక మానసిక ఎదుగుదలకు, పోషకాహార లోపం,పిల్లల్లో అలసట, బలహీనత వంటి సమస్యలను నిర్మూలించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం డాక్టర్ లహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి పూజ, పీహెచ్ఎన్ సంపూర్ణ, హెల్త్ సూపర్వైజర్ ధనమ్మ, లిఖిత్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడి టీచర్లు, స్కూల్ టీచర్లు పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మంథని పట్టణ నాయకులు.




మంథని ( ప్రశ్న న్యూస్) మంథని బస్టాండ్ను సందర్శించి ప్రయాణికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గుర్తించి డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ముఖ్యంగా బస్టాండ్ లో ప్రయాణికులు ప్లాట్ఫారం పై నుంచి నేరుగా బస్సులోకి ఎక్కే విధంగా స్టాపర్స్ ని అనుసరించి బస్సులను ఆపే విధంగా చూడాలని.. ఇప్పుడు అనుసరిస్తున్న విధానం వల్ల ప్రయాణికులు ప్లాట్ఫారం దిగి బస్సు ఎక్కాల్సిన పరిస్థితి వస్తుందని దీనివల్ల ముసలి వాళ్లకు చిన్నపిల్లలతో ఉన్న ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని దీనిపట్ల వెంటనే డ్రైవర్ సోదరులకు తక్షణ ఆదేశం ఇవ్వాలని మరియు బస్టాండ్ మూత్రశాల డ్రైనేజీ నాలిలా వద్ద చెత్తాచెదారం నిండి దాని ద్వారా వచ్చే దుర్గంధంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ...ప్రయాణికుల కొరకు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని...బస్టాండ్ ఆవరణలో ఆవులు మరియు ఇతరత్ర జంతువులు తిరగకుండా చూడాలని వినోదం కొరకు టీవీ సౌకర్యం ఏర్పాటు చేయాలనికోరడం జరిగింది దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. భారతీయ జనతా పార్టీ మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కౌన్సిల్ మెంబర్ బీజేపీ సీనియర్ నాయకులు బోగోజుశ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ పట్టణ కార్యదర్శి పార్వతివిష్ణు పాల్గొనడం జరిగింది

# అంగరంగ వైభవంగా "అంగారక చతుర్థి" వేడుకలు

- గణనాథున్ని దర్శించుకుని పునీతుడైన భక్తులు



మంథని ( ప్రశ్న న్యూస్) శ్రీ గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుంది. అంగారక సంకష్టహర చతుర్థి సందర్భంగా మంగళవారం గణనాథుని ఆలయాలు భక్తులతో పండుగ వాతావరణం నెలకొంటుంది. దైనందిన జీవితంలో మానవులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ సంకష్టహర చతుర్థి దీక్షతో తొలగిపోతాయని శాస్త్రాల్లో చెప్పబడింది. కొత్తగా చతుర్థి దీక్ష తీసుకునేవారు అంగారక చతుర్థి రోజున దీక్ష తీసుకోవడం ఎంతో శ్రేయష్కారం. ప్రతి మనిషి తన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేసి మోదకులు ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని మంగళవారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. గణపతికి ఇష్టమైన వారం మంగళవారం అలాగే నవగ్రహాల్లోని కుజ గ్రహ దోషం పోవాలన్న మంగళవారం వచ్చే అంగారక చతుర్థి రోజున "ఓం గం గణపతియై నమః " అని స్మరిస్తూ విఘ్నేశ్వరున్ని దర్శించుకుంటే అన్ని సంకటాలు తొలగిపోతాయి. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది ఏడాదిలో ఒకసారిమంగళవారం వచ్చే చతుర్థి ని అంగారక అంటారు. ఈ రోజున రాత్రి 9 గంటలకు చంద్రోదయం అనంతరం స్వామివారికి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయష్కారం. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు అని శాస్త్రాల్లో పేర్కొనబడింది. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

## పి ఆర్ టి యు టి ఎస్ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ




ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) సెప్టెంబర్ 1 న పాత పెన్షన్ సాధన లక్ష్యంగా పి ఆర్ టి యు టి ఎస్ ధర్నా చౌక్ హైదరాబాద్ లో నిర్వహించబోయే మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు తెలిపారు. పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించారు. ప్రభుత్వాన్ని ఒప్పించి సమస్యల సాధనలో పి ఆర్ టి యు టి ఎస్ ముందుంటుందని ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలియజేశారు. సెప్టెంబర్ 1న నిర్వహించే సిపిఎస్ రద్దు ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గరుగుల కృష్ణ హరి, మండల ప్రధాన కార్యదర్శి బొల్లి భగవాన్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ బాబు, గోశిక మధు, జిల్లా కార్యదర్శులు కడదూరి మల్లారెడ్డి, గోలి ఆనంద్, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అన్నదాత సుఖీభవ పథకం.



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తిలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఎంతో లబ్ధి చేకూరుతుంది ఏ డి ఏ రమేష్ రెడ్డి. అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఎంతో లబ్ధి చేకూరుస్తుందని శ్రీకాళహస్తి వ్యవసాయశాఖ అధికారి ఏడీఏ రమేష్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన శ్రీ కాళహస్తి నియోజకవర్గం మరియు కేవీబీపురం , బిఎన్ కండ్రిగ గ్రామస్తులను అన్నదాత సుఖీభవ పథకం గురించి తెలియజేస్తూ. అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఆర్థిక సహాయం అందించే ఒక పథకమని. దీని ద్వారా రైతులు తమ వ్యవసాయ అవసరాల కోసం ఆర్థికంగా మద్దతు పొందుతారనీ. ఈ పథకం ద్వారా,రైతులు తమ భూమిని బట్టి సంవత్సరానికి కొంత మొత్తాన్ని పొందుతారు. ఈ పథకం రైతులకు ఆర్థికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని లక్ష్యంగా ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తమ డివిజన్ పరిధిలో 37వేల 47మందికి 25 కోట్ల 90 లక్షల రూపాయలు వారి ఖాతాలో జమైందని ,దాదాపు 99 శాతం రైతన్నలకు ఈ లబ్ధి చేకూరిందని, కొంతమంది రైతులు తమ అన్నదాత సుఖీభవ పథకం రాకపోవడంపై ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కొన్ని కారణాలవల్ల రైతులకు ఈ పథకం వర్తించకపోయి ఉండొచ్చని, దానికి సంబంధించి గ్రామ పరిధిలోని గ్రామ సచివాలయసిబ్బందిని కలిస్తే రైతుకు ఎందుకు అన్నదాత సుఖీభవ పథకం వర్తించలేదో వివరాలు తెలియజేస్తారన్నారు.

## ఘనంగా శతవార హనుమాన్ చాలీసా

# యజ్ఞ మహోత్సవం

- "శ్రీరామ జయరామ..జయజయ రామ" ఘోషలతో మారుమ్రోగిన వేములవాడ పురవీధులు
- వేములవాడలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలోని ఆంజనేయ స్వామి సన్నిధానంలో మంగళవారం శతవార హనుమాన్ చాలీసా యజ్ఞ మహోత్సవం వైభవంగా జరిగింది. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం జరుగుతున్న హనుమాన్ చాలీసా పారాయణం 100వ వారంలోకి ప్రవేశించడంతో భక్తుల ఆనందం,ఆధ్యాత్మిక ఉత్సాహం తారాస్థాయికి చేరింది. ఈ సందర్భంగా శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు నుండి శ్రీ భీమేశ్వర ఆలయం వరకు హిందూ ఉత్సవ సమితి సభ్యులు ,భక్తులు భజన మండలితో కలిసి నగర సంకీర్తన నిర్వహించారు. 'శ్రీరామ... జయరామ... జయ జయ రామ...' ఘోషలతో వేములవాడ వీధులు మారుమ్రోగాయి. తరువాత ఆంజనేయ స్వామి సన్నిధానంలో ప్రధాన కార్యక్రమంగా 108 సార్లు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. మంత్రోచ్చారణల ఘోషతో భక్తుల హృదయాలు ఆంజనేయ చరణాల ధ్యానంలో లీనమయ్యాయి. పారాయణం అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ చేయగా, వందలాది మంది భక్తులు భక్తి పరవశంలో ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి నాయకులు మోటూరి మధు, గడప కిషోర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాజన్నాలయ ఈఓ రాధాభాయి హాజరై "హనుమాన్ చాలీసా పారాయణం మనసుకు అపూర్వమైన శాంతి, ధైర్యం ఇస్తుంది" అని అన్నారు. అనంతరం హిందూ ఉత్సవ సమితి నాయకులు మోటూరి మధు, గడప కిషోర్ రావు మాట్లాడుతూ"100 వారాల నిరంతర పారాయణం మా జీవితంలో గొప్ప భాగ్యం" అని పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ పతాకాలను ఎగరేసి దేశభక్తిని చాటుకోవాలి

- భాజపా వేములవాడ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్ పిలుపు
- వేములవాడలో ఘనంగా "బీజేపీ హర్ ఘర్ తీరంగా బైక్ ర్యాలీ" సందడి



వేములవాడ (ప్రశ్న న్యూస్)స్వాతంత్రోత్సవ ఉత్సాహంతో వేములవాడ పట్టణం నిండిపోయింది. బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తీరంగా బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. భాజపా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ నేతృత్వంలో వందలాది బైకులు జాతీయ జెండాలతో పుర వీధుల గుండా ప్రయాణించి దేశభక్తి గీతాలతో మారుమ్రోగాయి. ప్రధాన అతిథిగా హాజరైన ప్రతాపరామకృష్ణ స్వయంగా బైక్‌పై స్వారీ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించారు. ర్యాలీ అనంతరం స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ, "నేటి బుధవారం నుంచి మూడు రోజుల పాటు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి,దేశభక్తిని చాటి స్వాతంత్రోత్సవ వేడుకల్లో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.

తర్వాత ప్రతాపరామకృష్ణ మాట్లాడుతూ, "ఎందరో వీరుల బలిదానాల ఫలితమే మన స్వతంత్ర భారతదేశం. ప్రతి పౌరుడు జెండా ఎగరవేసి వారి త్యాగాలను స్మరించాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధులు వెంకటస్వామి, భాజపా నాయకులు రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, చందనం రవి ,కృష్ణ స్వామి, రేగుల శ్రీకాంత్ ,నేరెళ్ల సాయి వివేక్, యశ్వంత్, మనీష్, రాజశేఖర్, బిల్ల కృష్ణ, నరసయ్య, ఖడ్గం శీను, లక్ష్మీరాజం, శేఖర్, రాహుల్, బచ్చు వంశీ, మనోజ్, పిన్నింటి హన్మాండ్లు, డాక్టర్ వెంకటేశంతో పాటు బీజేపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోలాహలంగా మాధవ్ సారథ్యం ర్యాలీ మరియు సభ




శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సారథ్యం సభకు విశేష ఆదరణ కోలా ఆనంద్ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తిరుపతి జిల్లా పర్యటనలో విచ్చేసిన సందర్భంగా శ్రీకాళహస్తి నియోజవర్గం నుంచి బిజెపి రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆధ్వర్యంలో అన్ని మండలాల నుంచి వేలాదిగా తరలివచ్చి రాష్ట్ర అధ్యక్షులు పార్టీ జెండా పట్టుకొని, టీ షర్టులు ధరించి, కోలాటాలు నడుమ బీజేపీ జై జై బీజేపీ, భారత్ మాతా కీ జై,నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలి అని కార్యకర్తలు,నాయకులు నినాదాలు చేస్తూ హోరెత్తించారు.

మాధ వ్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో అన్ని నియోజవర్గములలో మండల కమిటీ, బూత్ కమిటీ, శక్తి కేంద్రాలు వేసి, నాయకులు, కార్యకర్తలతో బిజెపి నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పీఎం విశ్వకర్మ, పీఎం ఆవాస్ యోజన, ఇంకా ఎన్నో పథకాలు ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం కోసం కృషి చేశారు.

# మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే ఎన్నికల్లో

# సత్తా చాటాలి : నీలం మధు ముదిరాజ్

- విజయవంతమైన టీఎంపీఎస్ ఆవిర్భావ సభ
- టీఎంపీఎస్ లోగో ను ఆవిష్కరించిన నీలం మధు
- ముదిరాజ్ కులాన్ని బీసీ
- డీ నుంచి బీసీ-ఎలోకి మార్చుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- వేలాదిగా తరలివచ్చిన ముదిరాజు కులస్తులు




**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** ముదిరాజ్ సంఘాలు ఐక్యతతో ముందుకు సాగితేనే మన జాతి హక్కులు సాధించుకోవడం సాధ్యపడుతుందని మెదక్ పార్లమెంట్ నుంచి పోటీచేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం మేడ్చల్ మండలంలోని కండ్లకోయలో గల నిమ్మల కన్వెన్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి (టీఎంపీఎస్) ఆవిర్భావ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన ముదిరాజ్ హక్కుల కోసం పోరాడిన మహానేత స్వర్గీయ ఎర్ర సత్యం వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముదిరాజ్ సమాజానికి చెందిన పీహెచ్ డి పూర్తి చేసిన 25 మంది స్కాలర్స్ ను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మత్స్యకారుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా టీఎంపీఎస్ ఏర్పాటును తను స్వాగతిస్తున్నానని తెలిపారు. ముదిరాజ్ జాతి మనుగడ కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒకే తాటిపైకి వచ్చి ఉద్యమించేలా టీఎంపీఎస్ చొరవ తీసుకోవాలని సూచించారు. ఐక్యమత్యంతో ముందుకు సాగితేనే మన హక్కులని సాధించుకోవచ్చన్నారు. ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను చేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచులుగా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. మన హక్కుల సాధన తో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు మన జాతి మేధావులతో పాటు అన్ని సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకుని అందరి సలహాలు సూచనలతో ముందుకు సాగుదామని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మన ముదిరాజ్ కులాన్ని బీసీ- డీ నుంచి బీసీ-ఎ లోకి మార్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణను పాలించిన గత ముఖ్యమంత్రి ఎన్నడు మన ముదిరాజుల అభ్యున్నతి కోసం, మన హక్కుల కోసం ఏనాడు మాట్లాడలేదని ఎద్దేవా చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారి మన ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయడమే కాకుండా మన బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాడని కొనియాడారు. గీత కార్మికులలో 50 ఏళ్లు దాటిన వారికి ఇస్తున్న పెన్షన్ మాదిరిగానే మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం కృష్ణ ముదిరాజ్, జీడిపల్లి భూపాల్ ముదిరాజ్, బుల్లి యాదగిరి ముదిరాజ్, తలారి ప్రవీణ్ ముదిరాజ్, మురళి ముదిరాజ్, రాజేంద్ర ముదిరాజ్, సాగరబోయిన మల్లేష్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, శివ ముదిరాజ్, కిషోర్ ముదిరాజ్, ఉదయ్ ముదిరాజ్, భాస్కర ముదిరాజ్, చందు ముదిరాజ్, అరుణ్ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, సంతోష్ ముదిరాజ్, అమర్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం పోరు సాగించాలి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) ప్రభుత్వ బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి విద్యార్థుల హక్కులను కాలరస్తున్న జీవోలను రద్దు చేయాలివిద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలి ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు.ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రైవేట్ కళాశాలలో నందు నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేసిన ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు. ఏఐఎస్ఎఫ్ శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు అభి శివ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం మా జన్మ హక్కును ఈ దేశాన్ని పాలిస్తున్నటువంటి బ్రిటిష్ తెల్ల దొరల తరిమి కొట్టడం కోసం ఆవిర్భవించిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు ఆగస్టు 12%-% 1936 ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించి నేటికి 90 సంవత్సరాలు కావస్తుందని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు.విద్యార్థుల హక్కులు కాలరాస్తున్న జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లోకి విద్యార్థి నాయకులు రాజకీయ పార్టీలు అనుమతులేదని తీసుకువచ్చిన జీవోలు ఎవరికోసం ఎవరి లబ్ధి కోసమని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని కోరారు.దేశంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యను కాషాయకరణ చేయడానికి ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వారి చరిత్రను చెరిపివేసి దేశం కోసం బ్రిటిష్ వారికి తొత్తుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడాన్ని తప్పుపట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చారని ఆ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తల్లికి వందనం పథకంలో చాలా షరతులు పెట్టి చాలామంది విద్యార్థులకు అందలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు, విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నేటికీ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. యువగలం పాదయాత్రలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.మన ప్రభుత్వ అధికారంలోకి వస్తే వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయకుండా జీవో నెంబర్ 107 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు రాబోయే కాలంలో నిర్వహించేందుకు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చైతు ముఖేష్ ఆసిఫ్ రవి అశోక్ అంకయ్య మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డితో

# మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు

**బోయిన్ పల్లి మార్కెట్ అభివృద్ధి పై చర్చ**
**ఏఎంసీ డెవలప్మెంట్ కోసం నిధులు మంజూరు చేయాలని**
**సిఎం రేవంత్ కి విజ్ఞప్తి**
**ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్,అందరి చూపు మా**
**వైపే,ఆర్మీ, ఎల్ఐసి భూముల పై చర్చా**
**రోజుకు వివిధ రాష్ట్రాల నుంచి ముప్పై వేల టన్నుల కూరగాయలు దిగుమతి**
**అవుతున్నాయని సిఎం కి వివరించిన కమిటీ పెద్దలు**
**వ్యాపారానికి స్థలం తక్కువగా ఉంది, ఆర్మీ, ఎల్ఐసి స్థలం కలుపుతే**
**ఖాజానా భారీగా పెరుగుతుందని చైర్మన్ రాగిరి వెల్లడి**
**సిఎం కావాలని నల్లపోచమ్మని**
**కోరినా,అనుకున్నట్లే ముఖ్యమంత్రి అయ్యిండ్రు సార్.ఒక్కసారి మా గుడికి**
**రండి: వైస్ చైర్మన్ దేవేందర్**
**తల్లి దీవెనలతో కంకణం తెచ్చాను.మణికట్టుకు కట్టి,**
**అమ్మ ఆశీస్సులు ఎప్పుడు మీకు ఉంటాయ్**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు,వైస్ చైర్మన్ దేవేందర్ కలిశారు.బోయిన్ పల్లి మార్కెట్ అభివృద్ధికి సహాయపడాలని సిఎం నీ కోరినట్లు చెప్పారు.ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ అయిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో చిన్న పాటి సమస్యలు ఉన్నాయని వాటిని మీ స్థాయిలోనే పరిష్కారం అవుతాయని మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు తెలిపారు.ఈ నేపథ్యంలో బోయిన్ పల్లి మార్కెట్ ని ఆనుకొని ఉన్న ఆర్మీ కి చెందిన డిజిక్యూఏ స్థలం,మరో పక్క ఎల్ఐసి కి చెందిన స్థలాలు ఉండడంతో మార్కెట్ విస్తరించ లేకపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భూములు లేకపోవడం,రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన భూములు ఉండడం సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు మార్కెట్ పెద్దలు.ప్రస్తుతం బోయిన్ పల్లి మార్కెట్ లో మార్కెటింగ్ శాఖ అధికారులు కేటాయించిన దుకాణాలు "175"వాటిలో "4"ప్రభుత్వం పరిధిలో ఉండగా మిగితావి "171"షాపుల్లో వ్యాపార లావాదేవీలు నిర్వహించడం జరుగుతుందని సిఎంకి వివరించారు.అలాగే వివిధ రాష్ట్రాల నుంచి (సుమారు 17 రాష్ట్రాలు) సగటున బోయిన్ పల్లి మార్కెట్ కి "27"వేల టన్నుల కూరగాయలు దిగుమతి అవుతున్నాయని,అమావాస్య ముందు రోజు మార్కెట్లో డబల్ మార్కెట్ సందర్భంగా దాదాపు "30"వేల టన్నుల కూరగాయలు దిగుమతి అవుతున్నాయి అంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో ఊహించవచ్చు. నగరం నడిబొడ్డున ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో నిత్యం రద్దీగా ఉండే మార్కెట్.అలాగే వార్షిక ఆదాయం సుమారు "13"కోట్లు మార్కెటింగ్ ఖాజానాకు చేరుతున్న విషయాన్ని కూడా సిఎంకి తెలియాజేశారు.

ఆర్మీఅధికారులతో చర్చించి బోయిన్ పల్లి మార్కెట్ సమస్యను పరిష్కరించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు వైస్ చైర్మన్ దేవేందర్ కలిసి సిఎం రేవంత్ రెడ్డి ని పదే పదే విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన సిఎం సంబంధించిన అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా సమస్యలు పారద్రోలే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## హిందూ సనాతన ధర్మ పరిరక్షణలో ఆధ్యాత్మిక వేడుకలు సమాజానికి బలాన్ని చేకూరుస్తాయి

- భాజపా పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్
- శతవార హనుమాన్ చాలీసా పారాయణం లో పాల్గొన్న భాజపా నేత : శ్రీధర్



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో మంగళవారం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణం 100వ వారం వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో పాటు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, "హిందూ సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా ఇలాంటి భక్తి కార్యక్రమాలు సమాజానికి ఆధ్యాత్మిక బలాన్ని ఇస్తాయి. హనుమాన్ చాలీసా పారాయణం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రతి హిందూ ఇంట్లో ప్రతిరోజూ ఈ పారాయణం జరిగితే రోగాలు, దుష్టశక్తులు దరిచేరవు" అని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణం చేసి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.

## యర్రగొండపాలెం ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

యర్రగొండపాలెం, : పార్టీకి వెన్నుపోటు పొడిచినవారిని క్షమించేది లేదంటూ యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. త్రిపురాంతకంలో నిర్వహించిన "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమంలో ఆయన ప్రసంగించార. మొదట నియోజకవర్గానికి వచ్చినప్పుడు కొన్ని పొరపాట్లు జరిగాయని, అవి సరిదిద్దుకుంటానని చెప్పారు. త్వరలో గ్రామాల్లో పర్యటిస్తానని, వైసీపీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలన్నారు.

## హిందూ సనాతన ధర్మ పరిరక్షణలో ఆధ్యాత్మిక వేడుకలు సమాజానికి బలాన్ని చేకూరుస్తాయి

-భాజపా పట్టణాధ్యక్షులు రాపెల్లి శ్రీధర్
- శతవార హనుమాన్ చాలీసా పారాయణం లో పాల్గొన్న భాజపా నేత : శ్రీధర్

వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో మంగళవారం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణం 100వ వారం వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో పాటు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, "హిందూ సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా ఇలాంటి భక్తి కార్యక్రమాలు సమాజానికి ఆధ్యాత్మిక బలాన్ని ఇస్తాయి. హనుమాన్ చాలీసా పారాయణం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రతి హిందూ ఇంట్లో ప్రతిరోజూ ఈ పారాయణం జరిగితే రోగాలు, దుష్టశక్తులు దరిచేరవు" అని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణం చేసి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.




## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి

# అంజిరెడ్డి చేయూత

జహీరాబాద్, : జహీరాబాద్ సమీపంలో పస్తాపూర్ వద్ద ద్విచక్ర వాహనం లారీని ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడిన యువకుడికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి అండగా నిలిచారు. ఆయన వెంటనే స్పందించి, ఆ యువకుడిని అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సహాయక చర్యకు పలువురు ఆయనను అభినందించారు.

## సింగూరు జలాశయంకి భారీగా వరద నీరు చేరిక

ఆందోల్, : ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సింగూరు జలాశయంలోకి మంగళవారం ఒక్కరోజే 4,050 క్యూసిక్కుల వరద నీరు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టులో మొత్తం 29.917 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి గాను 21.677 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఏఈ స్టాలిన్ తెలిపారు. ఈ భారీ వరద నీటి ప్రవాహం ప్రాజెక్టు నిల్వ సామర్థ్యాన్ని పెంచుతోంది.

## ప్రజల అవసరాలకు కాంగ్రెస్ సిద్ధం

దేవరకద్ర, : మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల కనీస అవసరాలను తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మంగళవారం అప్పన్నపల్లి ఫ్లైఓవర్ సమీపంలో రూ. 2.5 లక్షలతో నిర్మించిన నూతన బస్ షెల్టర్ ను ప్రారంభించారు. మహబూబ్ నగర్ నగరాన్ని రూ. 250 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, 20 పార్కులను గుర్తించి అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కనీస అవసరాలను విస్మరించిందని ఆరోపించారు.

# ఒక్కరైనా 10 కోట్లు సంపాదించారా?



తమ వేతనాలు 30 శాతం పెంచాలంటూ సినీ కార్మికులు చేస్తున్న సమ్మె టాలీవుడ్‌ను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టింది. ఈ సమ్మె వల్ల గత కొన్ని రోజులుగా షూటింగ్స్ ఆగిపోయాయి. ఇప్పటికే సినిమా సక్సెస్ రేట్ తగ్గిపోయి.. నష్టాలు పెరిగిపోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న నిర్మాతలు.. ఇప్పుడిలా జీతాలు పెంచితే అది మోయలేని భారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో మూడేళ్లుగా జీతాలు పెంచని నేపథ్యంలో పెరుగుతున్న ధరల మధ్య తామెలా బతకాలని కార్మికులు అంటున్నారు. ఈ నేపథ్యంలో మధ్యే మార్గంలో ఫిలిం ఛాంబర్ కొన్ని ప్రతిపాదనలు చేయగా.. దాని మీద అంగీకారం కుదరట్లేదు. ఈ పరిస్థితుల్లో టాలీవుడ్లో చిన్న నిర్మాతలు కలిసి ఒక ప్రెస్ మీట్ పెట్టారు. ఇందులో హనుమాన్ ప్రొడ్యూసర్ చైతన్య నిర్మాతల దీన స్థితి గురించి మాట్లాడారు. కొవిడ్ తర్వాత నిర్మాతల పరిస్థితి దుర్భరంగా మారిందని.. లాభాలు అందుకుంటున్న సినిమాలు బాగా తగ్గిపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో పరిస్థితి మరి ఇబ్బందికరంగా మారిందని.. ఈ రెండేళ్లలో రూ.10 కోట్లకు పైగా లాభం అందుకున్న ఒక్క నిర్మాతను అయినా చూపించండి అంటూ ఆమె సవాలు విసిరారు.

తాము ఐటీ శాఖకు సమర్పించే పుస్తకాలన్నీ తీసుకొస్తానని.. మిగతా నిర్మాతలవీ చూడాలని.. ఎవ్వరైనా పది కోట్లకు మించి లాభం సంపాదించారేమో చూడాలని ఆమె అన్నారు. డబ్బులు తీసుకెళ్లి మరే రంగంలో పెట్టుబడిగా పెట్టినా గ్యారెంటీ ఉంటుందని.. భూమి మీద పెడితే మంచి రిటర్న్స్ వస్తాయని.. కానీ సినీ రంగంలో మాత్రం పెట్టిన డబ్బులకు గ్యారెంటీ లేదని ఆమె అన్నారు. అయినా సరే సినిమా మీద ఇష్టంతోనే ఇండస్ట్రీలో కొనసాగుతున్నామన్నారు.

# కూలీ టికెట్ రేట్ల మీద హాట్ డిస్కషన్



తెలంగాణలో కూలీ టికెట్ రేట్ల గురించి పెద్ద డిస్కషన్ జరుగుతోంది. ఇంకా అధికారిక జీఓ బయటికి రానప్పటికీ ఏ క్షణంలోనైనా వచ్చే సూచనలున్నందున దాంట్లో వివరాలు లీకుల రూపంలో చక్కర్లు కొడుతున్నాయి. వాటి ప్రకారం నైజాం మల్టీప్లెక్సుల్లో కూలి చూడాలంటే 350 నుంచి 453 రూపాయల దాకా చెల్లించుకోవాలనే వార్త మూవీ లవర్స్ గుండెల్లో బాంబులు పేలుస్తోంది. ఇదే కూలి చెన్నైలో దీంట్లో సగం రేట్ కే అందుబాటులో ఉండటం గమనార్హం. ఒకే కార్పొరేట్ మల్టీప్లెక్సులోనే రెండు నగరాల్లో వేర్వేరు ధరలు ఉండటం పట్ల సినీ ప్రియులు భగ్గుమంటున్నారు. వార్ 2 సైతం ఇంచుమించు ఇదే స్ట్రాటజీ పాటించనుందని సమాచారం. ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉన్నదో తెలియాలంటే అధికారిక జీఓ బయటకి రావాల్సిందే. ప్రాక్టికల్‌గా చూస్తే రెండు డబ్బింగ్ సినిమాలే. ఒరిజినల్ వెర్షన్లు కాదు. జూనియర్ ఎన్టీఆర్, నాగార్జునలు నటించి స్వంతంగా డబ్బింగ్ చెప్పినంత మాత్రాన స్ట్రెయిట్ అయిపోవు. ఆ మాటకొస్తే వార్ 2 మొదటి టార్గెట్ హిందీ ఆడియన్స్. కూలి ఫస్ట్ ప్రిఫరెన్స్ తమిళనాడు ప్రేక్షకులు. అలాంటిది ఏపీ తెలంగాణలో మాత్రమే ఇంత ప్రేమ ఎందుకు చూపించాలనేది సగటు అభిమానుల ప్రశ్న. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇంచుమించు ఇదే హైక్ రావొచ్చనే ప్రచారం జోరుగా ఉంది.

ఇలా జరగడం ఇదే మొదటిసారి కాదు. ఐ నుంచి భారతీయుడు 2 దాకా ఎన్నోసార్లు ఇలా పెంపులు తెచ్చుకుని వసూళ్లు చేసుకున్న దాఖలాలు చాలా ఉన్నాయి. తెలుగు సినిమాలు తమిళనాడు, కేరళకు వెళ్ళినప్పుడేమో మనకు సరిపడా థియేటర్లు ఇవ్వడానికి అక్కడి డిస్ట్రిబ్యూటర్ సవాలక్ష కారణాలు చెప్పి తగ్గిస్తారు. చిరంజీవి నుంచి కిరణ్ అబ్బవరం దాకా అందరూ ఈ సమస్యను ఫేస్ చేశారు. కానీ ఎవరూ ఏం చేయలేని పరిస్థితి. కానీ మన దగ్గర మాత్రం రజని, సూర్య, విక్రమ్ హీరో ఎవరైనా సరే హైకులు ఇవ్వడానికి ముందు ఉంటామనేది ప్రేక్షకుల ఆవేదన. ఇది వ్యాపారం, ఎవరి ఇష్టం వారిదని చెప్పడానికి లేదు. సినిమా బాగుంటే ఎలాంటి పెంపులు లేకపోయినా రంగస్థలం లాంటి సినిమాలు చరిత్ర సృష్టించాయి. అలాంటి రోజులు మళ్ళీ ఎప్పటికి వచ్చేనో.

# విడాకుల రూమర్స్ వేళ..

## హన్సిక పోస్ట్ వైరల్..



టాలీవుడ్ అందాల నటి హన్సిక తన భర్త సోహైల్‌తో విడాకులు తీసుకుంటుందంటూ కొద్ది రోజులుగా రూమర్స్ వస్తున్నాయి. తన భర్తతో ఆమెకు పడటం లేదని అందుకే వేరుగా ఉంటోందని పుకార్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొద్ది రోజుల క్రితం హన్సిక తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి తమ పెళ్లి ఫోటోలను డిలీట్ చేసింది. తాజాగా ఆమె విడాకుల రూమర్స్ వస్తున్న వేళ సోషల్‌మీడియా ఆమె పెట్టిన పోస్ట్ వైరల్ అవుతోంది. హన్సిక ఆగస్టు 9న పుట్టినరోజు జరుపుకుంది. ఈ నేపథ్యంలో ఆమెకు సోషల్‌మీడియాలో కుటుంబసభ్యులు, సన్నిహితులు, అభిమానులు పెద్దఎత్తున విషెస్ తెలిపారు. వాటికి హన్సిక స్పందిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ పెట్టింది. “ఈ సంవత్సరం నాకు అడగకుండానే ఎన్నో పాఠాలు నేర్పించింది. నాలో నాకే తెలియనంత బలం ఉందని తెలియజేసింది. ఈ పుట్టినరోజున మీ అందరి శుభాకాంక్షలతో నా హృదయం ఉప్పొంగింది. చాలా ప్రశాంతంగా ఉంది. ఒక్కోసారి చిన్న విషయాలు కూడా ఆనందాన్నిస్తాయి. ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు” అని పోస్ట్ చేసింది. దీంతో మరోసారి హన్సిక విడాకుల గురించి సోషల్‌మీడియాలో చర్చ ప్రారంభమైంది. 2022లో హన్సిన తన చిన్ననాటి స్నేహితుడైన సోహైల్‌ను వివాహం చేసుకుంది. కాగా, సోహైల్‌కి ఇది రెండో పెళ్లి. మొదటి పెళ్లికి హన్సిక హాజరైంది కూడా. అయినా కూడా సోహైల్ మొదటి భార్యతో విడాకులు తీసుకోవడంతో హన్సిక అతడికి మరింత చేరువైంది. ఆ తర్వాత వీళ్లిద్దరూ పెళ్లి చేసుకున్నారు. ‘లవ్ షాదీ డ్రామా’ పేరుతో వీళ్ల పెళ్లిని డాక్యుమెంటరీగా విడుదల చేశారు.



# ఎన్ని ఫ్లాపులొచ్చినా సరే..

అగ్ర కథానాయిక పూజాహెగ్డే తన సినీ ప్రయాణంలో విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నది. భారీ సినిమాల్లో అవకాశాలొస్తున్నా..విజయాలు వరించకపోవడం ఈ మంగళూరు సుందరిని కలవరపెడుతున్నది. ఎలాగైనా ఓ భారీ హిట్‌తో పరాజయాలపరంపరకు బ్రేక్ వేయాలనే కృతనిశ్చయంతో ఉంది. వరుస ఫ్లాపులొచ్చినా ఆఫర్ల పరంగా తనకు ఢోకాలేదని ధీమా వ్యక్తం చేస్తున్నది. ఈ నేపథ్యంలో తెలుగులో ఈ భామ మరో పెద్ద ప్రాజెక్ట్‌లో నాయికగా ఎంపికైనట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. నితిన్ హీరోగా విక్రమ్ కుమార్ దర్శకత్వంలో ఓ స్పోర్ట్స్ డ్రామాకు సన్నాహాలు జరుగుతున్నాయి. వీరిద్దరి కాంబినేషన్‌లో ‘ఇష్క్’ వంటి బ్లాక్‌బస్టర్ హిట్ రావడంతో..తాజా సినిమాపై అందరిలో ఆసక్తిపెరిగింది. నితిన్ హార్స్ రైడర్‌గా కనిపించే ఈ చిత్రానికి ‘స్వారీ’ అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. ఈ చిత్రంలో కథానాయికగా పూజాహెగ్డే దాదాపుగా ఖరారైందని టాక్. నితిన్‌తో ఈ భామ నటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలో సెట్స్‌మీదకు వెళ్లనుంది. స్వీయ నిర్మాణ సంస్థ శ్రేష్ఠమూవీస్ బ్యానర్‌లో నితిన్ ఈ సినిమా చేయబోతున్నారు.



# ‘కన్యా కుమారి’ వచ్చేది అప్పుడే



ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా రూరల్ లవ్ స్టోరీ ‘కన్యా కుమారి‘ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. రిలీజ్ డేట్ పోస్టర్ లో శ్రీచరణ్.. గీత్ సైనీని ప్రేమగా ఎత్తుకుంటూ, ఆమె చేతులకు సీతాకోకచిలుక రెక్కలు అలంకరించినట్టుగా డిజైన్ చేయడం ఆకట్టుకుంది. ‘ఆర్గానిక్ ప్రేమ కథ‘ అన్న ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా టీజర్ ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. శ్రీకాకుళం బ్యాక్‌డ్రాప్‌లో సహజ వాతావరణంలో నడిచే ఈ లైఫ్ ఫీల్ కథ సినిమాటిక్ టచ్‌తో ఒక కొత్త ఫీల్ ని అందించనుంది. పల్లె అందాలు, ఆకట్టుకునే ప్రేమకథ, పండుగ వాతావరణంతో కన్యా కుమారి ఈ సీజన్‌లో మనసులను కట్టిపడేయడానికి సిద్ధంగా ఉంది.

## అజయ్ దేవ్‌గన్ పిలిస్తేనే వచ్చాడు..

### ధనుష్‌తో రిలేషన్‌షిప్ వార్తలపై మృణాళ్ ఠాకూర్

తెలుగు, తమిళంతోపాటు హిందీ భాషల్లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న స్టార్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటారు మృణాళ్ ఠాకూర్, ధనుష్. ఈ ఇద్దరు ప్రస్తుతం తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నారని తెలిసిందే. అయితే ఈ ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొన్ని రోజులుగా నెట్టింట పుకార్లు షికారు చేస్తున్నాయి. కొందరు సోషల్ మీడియా యూజర్లు ఏకంగా మృణాళ్ ఠాకూర్ మ్యూజిక్ ప్లేలిస్టును వీరిద్దరి రిలేషన్‌షిప్‌కు సాక్ష్యంగా చూపిస్తూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ వార్తలపై ఫైనల్‌గా మృణాళ్ ఠాకూర్ స్పందించింది. కోలీవుడ్ మీడియాతో చేసిన చిట్‌చాట్‌లో డేటింగ్ వార్తలపై స్పష్టత ఇచ్చింది. తనపై వస్తున్న పుకార్ల గురించి తెలుసునన్న మృణాళ్ ఠాకూర్.. ఆ పుకార్లు చాలా ఎంటర్‌టైనింగ్‌గా, నవ్వొచ్చేలా ఉన్నాయని చెప్పింది. ‘మేమిద్దరం స్నేహితులం. ధనుష్ నాకు మంచి స్నేహితుడు. కేవలం అజయ్ దేవ్‌గన్ ఆహ్వానించడం వల్లే సన్నాఫ్ సర్దార్ 2 ఈవెంట్‌లో పాల్గొన్నాడని.. ధనుష్‌కు తాను ఇన్విటేషన్‌ను పంపలేదని స్పష్టం చేసింది మృణాళ్ ఠాకూర్. ఎవరూ కూడా ఆ విషయాన్ని అపార్థం చేసుకోవద్దని’ చెప్పింది. ఈ కామెంట్స్‌తో ఇద్దరి మధ్య ఎలాంటి రిలేషన్‌షిప్ లేదని క్లారిటీ ఇచ్చేసింది మృణాళ్ ఠాకూర్. మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్ డెకాయిట్ సినిమాలో నటిస్తోంది. దీంతోపాటు హిందీలో మూడు సినిమాలు, తెలుగులో మరో మూవీ చేస్తోంది. ఇటీవలే కుబేర సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ధనుష్.. ప్రస్తుతం ఇడ్లీ కడైతోపాటు పలు సినిమాలను లైన్‌లో పెట్టాడు. ధనుష్, ఆనంద్ ఎల్ రాయ్ కాంబోలో వస్తోన్న తేరే ఇష్క్ మే మూవీ షూటింగ్ ముగింపు పార్టీలో మృణాళ్‌ఠాకూర్ కనిపించడంతో మొదటిసారి ధనుష్‌తో ఈ భామ రిలేషన్‌షిప్‌లో ఉన్నట్టు వార్తలు తెరపైకి చ్చాయి. అయితే మరోసారి సన్నాఫ్ సర్దార్ 2 ఈవెంట్‌లో ధనుష్ కనిపించడంతో ఆ పుకార్లు మరోసారి హల్ చల్ చేశాయి.

## మేడ్చల్ లో రోడ్డు ప్రమాదం: ఒకరు మృతి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ పట్టణం జాతీయ రహదారి 44 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానిక వివేకానంద విగ్రహం వద్ద బైక్ పై వెళుతున్న వ్యక్తి లారీ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. వ్యక్తి పైనుండి లారీ వెళ్లడంతో శరీర భాగాలు చెల్లాచెదరయ్యాయి. మృతుడు సాంపిరే న్యూట్రిషన్స్ లిమిటెడ్ అని చాక్లెట్ కంపెనీలో పనిచేస్తాడని, మృతుడు పేరు మధు అని పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మేడ్చల్ పోలీసులు తెలిపారు.

## యువత సామాజిక సేవలో ముందుండాలి

- ప్రముఖ సామాజిక వేత్త,టీఎల్ యువసేన అధినేత : తూడి లచ్చన్న



**గంగాధర (ప్రశ్న న్యూస్)** అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రముఖ సామాజిక వేత్త, టీఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న యువతకు పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి యువకుడు సామాజిక సేవల్లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు."దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. మీరు చదువుతో పాటు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి. పేదల సహాయం, పర్యావరణ పరిరక్షణ,విద్యా విస్తరణ వంటి అంశాల్లో మీ భాగస్వామ్యం సమాజానికి నూతన దిశ చూపిస్తుంది" అని లచ్చన్న పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన, సేవలో ముందుండే యువతే నిజమైన నాయకత్వానికి అర్హులు అవుతారని, స్వార్థం లేకుండా చేసే సేవే చిరస్థాయిగా గుర్తింపు తెస్తుందని చొప్పదండి నియోజకవర్గం యువతకు తూడి లచ్చన్న సూచించారు.

## సమాజ మార్పుకు యువతే మార్గదర్శకులు

- యూత్ కాంగ్రెస్ బోయినిపల్లి మండలాధ్యక్షులు : ఏనుగుల అనిల్ కుమార్



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మంగళవారం యూత్ కాంగ్రెస్ బోయినిపల్లి మండలాధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్ మాట్లాడుతూ"యువతే దేశ భవిష్యత్తు, సమాజ మార్పుకు యువతే మార్గదర్శకులు. యువతలో స్ఫూర్తి,సేవా భావం,జాతీయ సమైక్యత పట్ల నిబద్ధత పెంపొందించుకోవాలి. విద్య, ఉపాధి,సాంకేతిక రంగాలలో ముందంజలో ఉండేలా కృషి చేయాలి. యువత ఒక్కరే దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రధాన శక్తి. ప్రతి యువకుడు సమాజం కోసం ఒక్క మంచి పని చేయాలని ప్రతిజ్ఞ చేసుకోవాలి" అని యువతకు పిలుపునిచ్చారు.

### క్రీడా రంగంలో కృష్ణవేణి స్కూల్

## విద్యార్థుల మరో విజయగాథ

- విద్యార్థులు ఇదే స్ఫూర్తితో క్రీడారంగంలో అంతర్జాతీయ స్థాయికి చేరుకోవాలి
- కెటిఎస్ స్కూల్ డైరెక్టర్ : సన్నిధి వేంకటకృష్ణ హర్షం - అభినందనలు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు క్రీడా రంగంలో మరోసారి ప్రతిభ చూపారు. ఈ నెల 3న నిర్వహించిన సెకండ్ స్టేట్ లెవెల్ స్టైల్ కరాటే, కుంగ్ ఫు (కట)ఛాంపియన్‌షిప్లో కుంగ్ ఫు (కట) విభాగంలో నరెడ్ల నిహాంత్ రెడ్డి గోల్డ్ మెడల్, కరాటే (కట) విభాగంలో గాజుల వివేక శ్రీ సిల్వర్ మెడల్ సాధించారు.విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల డైరెక్టర్ సన్నిధి వేంకట కృష్ణ హర్షం వ్యక్తం చేస్తూ, "ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులు మా పాఠశాల గర్వకారణం.ఇదే స్ఫూర్తితో విద్యార్థులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో క్రీడా రంగంలో రాణించాలని ఆకాంక్షించి,విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల విజయానికి శిక్షకులు, ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేస్తూ, నిరంతర శిక్షణ, కృషి ఫలితమే ఈ విజయం అని పేర్కొన్నారు.

## మంథనిలో తీవ్ర యూరియా కొరత

- వేరే మందు బస్తా తీసుకుంటేనే యూరియా బస్తా ఇస్తాం
- ఫెర్టిలైజర్స్ యజమానుల ఇష్టారాజ్యం - చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు
- అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్న ఫెర్టిలైజర్ దుకాణాలపై చర్యలేవి



**మంథని( ప్రశ్న న్యూస్)** ఒకవైపు ప్రభుత్వం యూరియా కొరత లేదు అని స్పష్టం చేసినప్పటికీ పెద్దపెల్లి జిల్లా మంథని లో మాత్రం దీనికి విరుద్ధంగా నడుస్తుంది . మంథని లో ఉన్న అన్ని ఫెర్టిలైజర్స్ దుకాణాలలో యూరియా కొరత ఉందని రైతులు లబోదిబోమని మొత్తుకుంటున్నారు . ఏదైనా ఒక మందుబస్తను లేదా గంట మందును తీసుకుంటేనే యూరియా బస్తా ఇస్తామని షాప్ యజమానులు చెబుతున్నారని ఆ మందుతో అవసరం లేకున్నా కేవలం యూరియా కోసమే ఆ మందు వేల రూపాయలు పెట్టి కొనవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కావలసిన రైతులు . గత్యంతరం లేక షాప్ యజమానులు చెప్పిన విధంగా కొంటున్నారు . జిల్లా మండల సంబంధిత అధికారులకు ఈ విషయం తెలిసినా కూడా షాప్ యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా కొరతను ఉన్నట్లు సృష్టించి ఫెర్టిలైజర్స్ షాప్ యజమానులు లక్షల్లో ఆదాయం పొందుతున్నారు . ఫెర్టిలైజర్ షాపుల్లో నిల్వ ఉన్న యూరియాను కూడా అధిక ధరలకు విక్రయించడం వలన రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా కోసం పడికాపులు కాస్తున్నారు ఇకనైనా రైతుల బాధను అర్థం చేసుకొని మంథనిలో యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు మరి ఈ విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలుస్తలేదా కావాలనే జాప్యం చేస్తుందా. ఇలా రైతులను కావాలని ఇబ్బంది పెడుతున్నారా .

## కోర్టు వివాదాల్లో "157/1",ఇందిరమ్మ ఇళ్లకు"

# రాజముద్ర" పడెనా.?

- "157/1"సర్వే నెంబర్లో వివిధ రకాల పిటిషన్లు కోర్టులో పెండింగ్లో ఉన్నాయి.?
- తిరుమలగిరి మండలంలో పది మంది ఎమ్మార్వోలు మారినా, కొలిక్కి రాని వ్యవహారం
- "8 ఎకరాల భూమిలో అస్మదీయులు పిల్, ప్రజా సంఘాల ప్రతినిధులు దాఖలు చేసిన పిటిషన్లు వాస్తవం కాదా.?
- అష్టదిగ్బంధంలో ప్రభుత్వ స్థలం,అందరి చూపూ"8" ఎకరాల వైపే
- ఇందిరమ్మ ఇళ్లతో నియోజకవర్గం ప్రజలకు న్యాయం:ఎమ్మెల్యే



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మహానగరంలో ప్రభుత్వ స్థలాలు కోర్టు వివాదాల్లో కొక్కోలలు.జిల్లా పరిధిలో ఉన్న హైదరాబాద్ డివిజన్,సికింద్రాబాద్ డివిజన్ లో వివిధ కారణాల వల్ల సర్కార్ కు చెందిన భూములు ప్రైవేటు వ్యక్తులు,సామాన్య ప్రజలు, రెవెన్యూ అధికారులు"త్రీ కోణంలో కోర్టు వివాదాల్లో చిక్కుకున్నాయి.సికింద్రబాద్ డివిజన్ పరిధిలో ఉన్న"షేక్ పేట్ మండల్ టాప్ వన్ లో నిలిచింది.మరి కొన్ని మండల్లు వివిధ స్థానాల్లో ఉన్న ప్రస్తుతం నలుగురు చర్చిస్తున్న మండలం తిరుమల గిరి మండలం.ఆ మండల పరిధిలోని సర్వే నెంబర్ "157/1 "సుమారు "8"ఎకరాల భూమి గతంలో అస్మదీయులు కబ్జా కోరల్లో కి వెళ్లిన విషయం తెలిసిందే.అప్పట్లో జిల్లా కలెక్టర్, యంత్రాంగాన్ని ఓ ఊపు ఊపిన అంశం కూడా ఈ స్థలమే! ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన జిల్లా కలెక్టర్ ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే! కొత్తగా బాధ్యతలు చేపట్టిన బాస్ అన్యాక్రాంతం అవుతున్న భూమి పై ఫోకస్ చేస్తూ తిరిగి తన ఆధీనంలో తీసుకోవడమే కాకుండా "ల్యాండ్ బ్యాంకు"లో జత చేసిన విషయం వాస్తవం కాదా ?బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూడా "157/1" సర్వే నెంబర్ తప్పు బట్టారు. వాస్తవం మేడ్చల్ జిల్లా బాల్ నగర్ మండల్ కి చెందిన "57" సర్వే నెంబర్ గా పలు సందర్భాల్లో ప్రస్తావించారు. అప్పట్లో "సిఎస్:13 నిజాం ప్రభుత్వానికి చెందిన సర్వే నెంబర్ 157/1 భూములు, నిజాం నవాబు వారసులం అంటూ తెరమీదకు వచ్చిన "జరీనా బేగం". ప్రస్తుతం ఆమె వారసులు కూడా కోర్టులో పిటిషన్లు వేశారు.మరో విషయం ఏమిటంటే స్థానికంగా "వడ్డర సామాజికానికి చెందిన మక్కల నర్సింహ్మా.ఈయన కూడా ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.ఆయన ప్రార్థన నిరుపేదలకు "60"గజాల చొప్పున వందల కుటుంబాలకు చెందిన దారిద్రపు రేఖ కింద ఉన్న పేదలకు చెందేటట్లు న్యాయం కోసం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన స్థానిక బిజెపి నేత కీర్తి శేషులు మక్కల నర్సింహ్మా.ఇది వాస్తవం కాదా.ఇలా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా కొన్ని కేసుల్లో కోర్టు పరిధిలో ఉన్న అంశం సర్వే నెంబర్"157/1". ఇంత పెద్ద ఇతివృత్తాం ఉన్న జాగకు, రేపటి అమాయకులకు ఏవిధంగా సొంతం అవుతుందో కాలమే సమాధానం చెప్పాలి! బోయిన్ పల్లి మార్కెట్ యార్డు కు ఆనుకుని ఉన్న 8 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలసిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్.నియోజకవర్గంలో ఇళ్ళు లేని నిరుపేదలకు పట్టాలు అందించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం సెక్రటేరియట్ లో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమ శాఖామాత్యులు సీతక్క,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు

. నియోజకవర్గంలో ఇళ్ళు లేని పేదలు చాలామంది ఉన్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తిరుమల గిరి మండలం పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 157/1 ప్రభుత్వ భూమిలో ఇళ్ళు నిర్మిస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందని మంత్రులకు ఎమ్మెల్యే వివరించడంతో స్పందించిన మంత్రులు వెంటనే అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చి అక్కడ ఇళ్ల నిర్మాణం జరిపేలాగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించిన సిబ్బంది

- ఇంచార్జ్ తహసీల్దార్ గా అరుణ్ కుమార్ భాధ్యతలు స్వీకరణ
- గిర్ధవార్ భూమయ్య, సీనియర్ సహాయకులు గంగారాం



**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** జగిత్యాల రూరల్ మండలం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గా విధులు నిర్వహించి ధర్మపురి మండలమునకు బదిలీ పై వెల్లుచున్నా శ్రీనివాస్ ను కార్యాలయ సిబ్బంది ఘనంగా శాలువాతో సన్మానించారు. ఇంచార్జ్ తహసీల్దార్ గా అరుణ్ కుమార్ భాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమములో ఇంచార్జ్ తహసీల్దార్ అరుణ్ కుమార్, గిర్ధవార్ భూమయ్య, సీనియర్ సహాయకులు గంగారాం, జూనియర్ సహాయకులు నిరంజన్, శీను, జయ, సుజాత,గంగారాం, రాజేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి : జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

- సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీ సందర్శన



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** కష్టంతో చదవకుండా ఇష్టంతో చదివితే మీ కలలను నిజం చేసుకుని మీ బంగారు భవిష్యత్తుకు మీరే పునాది వేసుకోవచ్చని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మంగళవారం మేడ్చల్ మండలం కిష్టాపూర్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. మీరు అనుకున్న లక్ష్యాన్ని ఏర్పర్చుకుని అందుకు క్రమశిక్షణ, ప్రణాళిక బద్దంగా కార్యచరణతో కష్టపడుతూ ఇష్టంగా చదవాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ మీ కలలను నిజం చేసుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవడానికి మీరు బాగా కష్టపడి చదవాలని, అందుకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. వారి సబ్జెక్టుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకుని వారికి అవసరమైన మార్గనిర్దేశ సూచనలు తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీలో మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు స్పందిస్తూ కంప్యూటర్లు, ల్యాబ్ కావాలని తెలుపగా అదనపు కలెక్టర్ తప్పకుండా సమకూరుస్తామన్నారు. స్కూల్, కాలేజీ మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని ? అన్ని సౌకర్యాలు ఉన్నాయా ఏమైనా మరమ్మత్తులు అవసరమా అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా అని అదనపు కలెక్టరు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, ప్రిన్సిపల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు

## ఘనంగా ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**సిరిసిల్ల( ప్రశ్న న్యూస్)** జిల్లాలో నిర్వహించు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోలీస్ పరేడ్ మైదానంలో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని, అటెండెన్స్ తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో వివిధ శాఖల ద్వారా స్టాళ్ల ప్రదర్శన చేపట్టాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రసంగం రూపొందించాలని అన్నారు. దేశ భక్తి గేయాలతో కూడిన నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాల క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ వీలుగా పోలీస్ పరేడ్ మైదానంను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని కలెక్టర్ సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ప్రతిపాదనలు ఆగస్టు 14 లోపు పంపాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్య అతిథి సందేశం అందించేందుకు వీలుగా స్పీచ్ కాపీ రూపకల్పనకు ప్రతి శాఖ క్లుప్తంగా నివేదికలను డి.పి.ఆర్.ఓ కు అందజేయాలని అన్నారు. స్వాతంత్ర్య వేడుకల డయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. స్వాతంత్ర్య వేడుకలకు స్వాతంత్ర్య సమర యోధులను ఆహ్వానించాలని అన్నారు. జిల్లాలో నేత కార్మికులు , ప్రాముఖ్యమైన వ్యక్తులు వేడుకలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ వారి కార్యాలయంలో వేడుకల నిర్వహించి, జిల్లాలో జరిగే వేడుకలకు హాజరు కావాలని అన్నారు. పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఏఎన్ఎం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే శిభిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.స్వాతంత్ర్య వేడుకల అవసరమైన మేర త్రాగు నీటి క్యాన్లు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాదాన్యత అంశాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పబ్లిక్‌కు రెస్పాన్సిబిలిటీ

# ఉండనక్కర్లేదా.?

- పారిశుధ్య నిర్వహణపై ఎవరికీ పట్టింపు లేదా.?
- చెత్తకుండీలను కాదని బహిరంగంగా వెదజల్లుతున్న పబ్లిక్
- జనం తమ బాధ్యత మరుస్తుండటం సబబేనా.?
- ప్రస్తుత వానాకాలం సీజన్లో పొంచిన ముప్పు
- జనావాసాల మధ్య వెలిసిన పిచ్చి మొక్కలను తొలగించరా ?





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ తో పాటు నగరం చుట్టుముట్టు ఉన్న పురపాలక సంఘం పరిధిలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను కనీసం పట్టించుకునే నాథుడే కరువయ్యారు. 'చెత్త' తొలగించాలనే చిత్త 'శుద్ధి' మున్సిపల్ అధికారులకు లోపించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. జిహెచ్ఎంసి తో పాటు మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో ఎక్కడ చూసినా చెత్తనే కనిపిస్తోందని, ప్రస్తుత వానాకాలం సీజన్లో అనారోగ్య ముప్పు పొంచి ఉన్నా అధికారులు నిర్లక్ష్య వైఖరిని కనబరుస్తున్నారని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్యం పడకేస్తే తమకేంటనే కొందరు సిబ్బంది తీరు సరికాదని అభిప్రాయపడుతున్నారు. పలువురు బహిరంగంగా చెత్తా చెదారం దర్శనమిస్తున్నా సిబ్బందికి కనిపించడం లేదా.? అనే అనుమానాన్ని మరికొందరు కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనావాసాల మధ్య పిచ్చి మొక్కలు విపరీతంగా ఉన్నాయని, ప్రస్తుత వానాకాలం సీజన్ లో ఆ చెట్ల నుంచి దుర్గంధం వస్తోందని కొందరు కాలనీవాసులు చెబుతున్నారు. వెంటనే పురపాలక శాఖ సిబ్బంది చెట్లను తొలగించాలని పలువురు కోరుతున్నారు. దుర్గంధపూరిత పరిసరాల వల్ల దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యం బారిన పడే పరిస్థితులు ఏర్పడతాయని ఉంటాయని పలువురు హెచ్చరిస్తున్నారు. మూకుమ్మడిగా జనం అనారోగ్యం బారిన పడి ఆస్పత్రులపాలు అయితేనే స్పందిస్తారా.? అని ప్రశ్నిస్తున్నారు.

## ప్రజలకు రెస్పాన్సిబిలిటీ ఉండనక్కర్లేదా

కొందరు పైన పేర్కొన్న సంగతులు పక్కనబెడితే.. పబ్లిక్ విధిగా చెత్తను చెత్త కుండీలో లేదా రోజువారీగా సేకరణకు వచ్చే సిబ్బందికి అందజేయాలి. కానీ అలాకాకుండా తమకేమీ పట్టింపు లేదన్నట్టుగా ఇష్టారాజ్యంగా ఖాళీ ప్రదేశాలలో, రోడ్డుకు రెండు పక్కల పడవేస్తున్నారు. అలా పడవేయడం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే అలా చేసే వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించాలని, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, అధికారులు ఆ దిశగా కృషి చేయాలని కొందరు సూచిస్తున్నారు. అన్ని పనులు ప్రభుత్వమే చేయాలి తాము మాత్రం తమకు నచ్చినట్టుగా ఉంటాం అనే రీతిలో పబ్లిక్ వ్యవహార సరళి కొంత మేరకు ఉండటం పద్ధతి కాదని వెల్లడిస్తున్నారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రతపైన దృష్టి సారించాలని సూచిస్తున్నారు.

## దుర్గంధమయంగా పరిసరాలు..

మురికి కాలువలలో [illegible] విపరీతంగా పేరుకుపోయి పరిసరాలు దుర్గంధమయవుతున్నా మున్సిపల్ శాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని దుర్గంతభరితంగా మారిన పరిసరాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతిరోజూ పారిశుధ్య నిర్వహణ చేయాల్సిన వారు చేయడం లేదు లేక రోజూ చెత్త సేకరణ జరగడం లేదా.? అధికారుల పరిశీలన కరువైందని,అసలు లోపం ఎక్కడుంది.? అనేది గుర్తించాలని పలువురు సూచిస్తున్నారు. ఒకవేళ ఇండ్లలో చెత్త పెరుగుతున్నదా.? వారు నిర్లక్ష్యపూరితంగా ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారా.? వారికి అవగాహన కల్పించడంలో అధికారులు ఎందుకు చొరవ చూపించడం లేదు వంటి అనేక ప్రశ్నలకు అధికారులు సమాధానం కనుగొనాలి. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అధికారులు వారిలో చైతన్యం తీసుకురావాలని కొందరు పేర్కొంటున్నారు. ప్రస్తుత వర్షకాలంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత కీలకమని, ప్రజల ప్రాణాల సంరక్షణకు అది ముఖ్యమని నగరవాసులు చెబుతున్నారు. మున్సిపల్ అధికారులు పారిశుధ్య నిర్వహణలో విఫలం కాకుండా ఉన్నతాధికారులు మార్గదర్శనం చేయాలని, ప్రతిరోజూ చెత్తను క్లీన్ చేసేలా వారికి సూచనలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కలెక్టరేట్‌లోనే లంచాల దందా

- వికారాబాద్ కలెక్టరేట్‌లో ఏసీబీకి చిక్కిన మహిళా ఉద్యోగి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కొందరు ఉద్యోగుల తీరు మారడం లేదు. ఏకంగా జిల్లా పరిపాలన కేంద్రమైన కలెక్టరేట్‌లోనే ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు అడ్డంగా దొరికిపోయింది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఫిర్యాదుదారుడి తల్లికి ప్రభుత్వం రెండు ఎకరాల భూమిని కేటాయించింది. ఆ భూమికి సంబంధించిన దస్త్రాల్లో ఆమె పేరును చేర్పించేందుకు బాధితుడు కలెక్టర్ కార్యాలయాన్ని ఆశ్రయించాడు. అక్కడి జూనియర్ అసిస్టెంట్ కె. సుజాత ఈ పనిని పూర్తి చేయడానికి, సంబంధిత పత్రాలను నవాబ్‌పేట తహశీల్దార్ కార్యాలయానికి పంపడానికి రూ.15,000 లంచం డిమాండ్ చేసింది. లంచం ఇవ్వడానికి ఇష్టపడని బాధితుడు నేరుగా తెలంగాణ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ఆయన ఫిర్యాదు ఆధారంగా పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగిన ఏసీబీ బృందం.. మంగళవారం సుజాత ఫిర్యాదుదారుడి నుంచి రూ.15,000 లంచం తీసుకుంటుండగా ఆమెను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. జిల్లా పరిపాలన కేంద్రంలోనే ఈ ఘటన జరగడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

# ప్రతి టౌన్‌లో 'మహిళా మార్ట్'లు

- సీఎం రేవంత్ నిర్ణయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఖమ్మం జిల్లాలో మహిళల స్వయం ఉపాధికి కోసం ఏర్పాటైన 'మహిళా మార్ట్' సక్సెస్ అయింది. ఈ మార్ట్‌లో జిల్లాకు చెందిన మహిళలు తయారు చేసిన వివిధ ఉత్పత్తులను అమ్ముతున్నారు. ప్రారంభమైన కొన్ని రోజుల్లోనే మంచి ఆదరణ లభించింది. బిజినెస్ బాగా జరుగుతోంది. దాంతో రాష్ట్రమంతటా ఇలాంటి మహిళా మార్టులు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఎక్స్ లో దీనిపై స్పందించారు. ప్రజా ప్రభుత్వ సంకల్పం అధికారుల కార్యాచరణ ఆడబిడ్డల ఆచరణకు ప్రతితిరూపం ఖమ్మంలో దిగ్విజయంగా నడుస్తోన్న ఈ 'మహిళామార్ట్'. ఇందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి నా అభినందనలు. రాష్ట్రంలో ప్రతి టౌన్ లో ఇలాంటి 'మహిళా మార్ట్' లు ఏర్పాటు కావాలి ఆకాంక్షిస్తున్నా.' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మార్ట్ ద్వారా మహిళల ఉత్పత్తుల ప్రదర్శన, మార్కెటింగ్ సౌకర్యాలు, శిక్షణ కార్యక్రమాలు అందుతున్నాయి. ఈ మోడల్‌ను ఇతర పట్టణాలకు విస్తరించేలా ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించింది.

# సీఎంఆర్.. ఇదేం పని అయ్యా

- కాలేజీ బస్సు ఫీజు కట్టలేదని విద్యార్థులను బస్సు ఎక్కనివ్వని వైనం
- విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన - వరుస ఘటనలతో విమర్శలను ఎదుర్కొంటున్న సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల





రాత్రి 8 గంటల వరకు విద్యార్థులు ఇంటికి రాకపోవడంతో ఆందోళన

**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** ఫీజు కట్టలేదని విద్యార్థులను బస్సు ఎక్కనివ్వకుండా కాలేజీ వద్ద వదిలేసి వెళ్లిపోయిన ఘటన సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ లో చోటుచేసుకుంది. ఇంటికి వెళ్లేందుకు విద్యార్థుల వద్ద డబ్బులు లేకపోవడంతో రింగ్ రోడ్డు పైన విద్యార్థులు వాహనదారుల ను లిఫ్ట్ అడుగుతూ కనిపించిన దృశ్యం ఆందోళన కలిగించింది. రాత్రి 8 గంటల వరకు విద్యార్థులు ఇంటికి రాకపోయే సరికి తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఈ ఘటనపై కళాశాల యాజమాన్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ నిరంతరం వివాదాలతో వార్తల్లో నిలుస్తున్న కళాశాల వ్యవహారంలో ఎలాంటి మార్పు రావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మొన్నటికి మొన్న విద్యార్థులు బాత్రూంలో స్నానాలు చేస్తుండగా ఫోటోలు తీశారు అంటూ వివాదం చెలరేగింది. ఈ ఘటన మరువక ముందే విద్యార్థులు బస్ ఫీజులు చెల్లించలేదు అంటూ విద్యార్థులను కాలేజీ వద్ద వదిలేసి వెళ్లిపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## అసలేం జరిగింది..

మేడ్చల్ జిల్లా కండ్లకోయలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ లో సంగారెడ్డికి చెందిన పలువురు విద్యార్థులు ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతారు. ఉదయం యధావిధిగా ఇంటి వద్ద నుండి విద్యార్థులను కళాశాల తీసుకొచ్చి తిరిగి సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు బస్సు వద్దకు రాగా మీరు బస్ ఫీజు చెల్లించలేదు.. బస్సు ఎక్కొద్దు అంటూ విద్యార్థులను అక్కడే వదిలేసి బస్సు వెళ్లిపోవడంతో విద్యార్థులు ఏం చేయాలో తోచక ఇంటికి వెళ్లేందుకు బస్ చార్జీలు లేక ఓ ఆర్ ఆర్ పై వాహనాలను లిఫ్ట్ కోసం ప్రయత్నించారు.

విద్యార్థులు రాత్రి 8 గంటలైనా ఇంటికి రాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. మొదటి సంవత్సరంలో బస్సు ఫీజులను సెప్టెంబర్ లో చెల్లించామని, మళ్లీ ద్వితీయ సంవత్సరం సెప్టెంబర్ లో బస్సు ఫీజు చెల్లించాల్సి ఉందని, ఫీజు చెల్లించేందుకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, బస్సు ఫీజు కట్టలేదు అంటూ బస్సు ఎక్కనివ్వకుండా అడ్డుకున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇంటికి వచ్చే సమయంలో జరగరానిది ఏమైనా జరుగుతే ఎవరు బాధ్యులు అంటూ విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఫీజు చెల్లించని పక్షంలో ఇంటి వద్ద నుండి విద్యార్థులను తీసుకెళ్లొద్దని, ఇంటి వద్ద నుండి తీసుకెళ్లి కళాశాల వదిలేయడం ఏంటి అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

## ఫోన్లు ఎత్తని కళాశాల సిబ్బంది..

విద్యార్థులను బస్సు ఎక్కనివ్వకుండా అడ్డుకోవడంపై వివరణ కోరేందుకు మనం దినపత్రిక ప్రతినిధి సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ హెచ్ ఓ డి తో పాటు బస్సు ఇంచార్జ్ కి పలుమార్లు ఫోన్లు చేసిన ఎత్తని పరిస్థితి. చివరకు హెచ్ ఓ డి మురళి ఫోన్ కు రెస్పాండ్ అయి విద్యార్థులను బస్సు ఎక్కనియ్యకుండా అడ్డుకోవడం విషయం నా దృష్టికి రాలేదని తాను విచారణ చేసి విషయం తెలుపుతానని పేర్కొన్నారు. ఇదేవిధంగా బస్సు ఇంచార్జ్ కి పలుమార్లు ఫోన్ చేయగా ఫోన్ ఎత్తి బస్సు ఫీజు కట్టండి బాయ్స్ మాత్రమే బస్సు ఎక్కనివ్వలేదని, బాయ్స్ కాబట్టి ఏదో విధంగా ఇంటికి చేరుకుంటారు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. బస్సులో కాకుండా ఇంటికి వెళ్లే దారిలో విద్యార్థులకు జరగరానిది ఏదైనా జరుగుతే ఎవరు బాధ్యులు అని సమాధానం చెప్పలేకపోయారు.

# నాగారంలో అక్రమ నిర్మాణాలు ఎక్కువ

# అధికారుల పర్యవేక్షణ తక్కువ

- టౌన్ ప్లానింగ్ అధికారుల పరిధిలో అక్రమ నిర్మాణాల పర్యవేక్షణ కరువు
- మునిసిపల్ అధికారుల కానుసైగల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు
- ముడుపులు ఇచ్చుకోండి బహుళ అంతస్తులు కట్టుకోండి
- రాష్ట్ర ప్రభుత్వంకు రోజు రోజుకు తగ్గుతున్న ప్రభుత్వ ఆదాయం







**నాగారం(ప్రశ్న న్యూస్)** నాగారం మున్సిపల్ పరిధిలో రోజురోజుకు పెరిగిపోతున్న అక్రమ నిర్మాణాలు అధికారుల పర్యవేక్షణ అసలు లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు పుట్టుకొస్తున్నాయని ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం వెనక ఆర్థక లావాదేవీలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే నాగారం మునిసిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు ఎక్కువ జరుగుతున్నాయని స్థానికులు ఫిర్యాదులు చేసిన అధికారులు ఎలాంటి చర్యలు తిసుకోవడం లేదని కారణం భారీగా లంచాలు దండుకొని మనం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు అక్రమ నిర్మాణాల పై పర్యవేక్షణ లేకపోవడంతో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణా దారులు జోరుగా నిర్మాణాలు చేస్తున్నారని, రోజు రోజుకు భారీగా ప్రభుత్వం ఆదాయం తగ్గుతుందని ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగారం మునిసిపల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అనుమతులు తిసుకోకుండ బహుళ అంతస్టులు యాదేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్న అధికారులు చుసి చుడనట్లుగా వ్యవహారిస్తున్నారని సెక్షన్ ఆఫీసర్ సిబ్బంది కలిసి జేబులు నింపుకోవడంతో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు తెలిపారు. నాగారం నుండి రాంపల్లికి వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కనే అక్రమ బహుళ అంతస్తులు కట్టడాలు కడుతుంటే అధికారులు పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని ఎంత భారీగా లంచాలు తీసుకున్నారో నిర్మాణాలు చూస్తేనే అర్థం అవుతుందని స్థానికులు ఆరోపించారు. ప్రభుత్వంకు భారీ మొత్తంలో గండికోడుతూ అధికారులు ముడుపుల రూపంలో డబ్బులు దండుకుంటున్నారని, స్థానికులు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం విడ్డూరంగా మారింది. నాగారం మున్సిపల్ పరిధిలో కమిషనర్ కనుసైగల్లో భారీగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588